TIMES OF VARTHA (23-02-24)RR_times of varha main (13-2).qxd 2/23/2024 6:19 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 23 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 229 | పేజీలు 09 | వెల : 6/-







## కరెంట్ కట్ చేస్తే..

# సస్పెన్షన్!



- విద్యుత్ అధికారులు,సిబ్బందికి సీఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్
- ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా కొందరు వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం
- అవసరాలకు సరిపడా విద్యుత్ సరఫరా ఉందని వెల్లడి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా విద్యుత్ కోతలు విధించే అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలయ్యాయన్న ప్రచారం నేపథ్యంలో సీఎం గురువారం సచివాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం ఎలాంటి విద్యుత్ కోతలు విధించాలని ఆదేశించలేదని.. అనవసరంగా కోతలు పెట్టి రైతులను, ప్రజలను ఇబ్బందిపెడితే క్షమించేది లేదని హెచ్చ రించారు. అవసరానికి సరిపడా విద్యుత్ ఉందని, గతంతో పోలిస్తే సరఫరా పెరిగిందన్నారు. అయినా కూడా కోతలు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని సీఎం పేర్కొన్నారు. ఇటీవల పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపేసిన

మిగతా 7లో..

# వనం వీడి జనంలోకి

- అశేష జనవాహిని నడుమ కొలువుతీరిన సమ్మక్క
- రేపు వన ప్రవేశం
- నేడు గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి రాక



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

సమ్మక్క, సారలమ్మ గద్దెలపైకి కొలువుదీరడంతో మేడారం మహా జనసంద్రంగా మారింది. గురువారం సాయంత్రం చిలుకలగుట్ట నుంచి వడ్డె కొక్కెర క్రిష్టయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఇతర వడ్డెలతో కలిసి భారీ భద్రత నడుమ సమ్మక్కను తీసుకొని బయలుదేరారు. సమ్మక్కకు ఆహ్వానం పలుకుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ గాలిలోకి కాల్పులు జరిపారు. ఆదివాసీ యువకులు, రోప్ పార్టీ భద్రతా వలయంలో మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, గతంలో జాతర ప్రత్యేకాధికారులు ఆర్వీ కర్ణన్, కృష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్లు వేణుగోపాల్, శ్రీజ, రాధికా గుప్తా, అడిషనల్ ఎస్పీ సంకీర్త్, అడిషనల్ ఎస్పీ సదానందం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ బయలుదేరారు. చిలుకలగుట్ట కింద ఆదివాసీ యువతీ యువకులు గిరిజన వాయిద్యాలైన డోలు వాయిస్తూ, కొమ్ము వూదుతూ వాటికనుగుణంగా నృత్య ప్రదర్శన చేశారు. సమ్మక్క గుట్టపై నుంచి కిందకు తీసుకొచ్చే దృశ్యాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా, రాత్రి సమ్మక్కను ప్రధాన వడ్డె కొక్కెర క్రిష్ణయ్య,, సిద్దబోయిన మునేందర్, చందా బాబురావు, సిద్దబోయిన మహేష్, సిద్దబోయిన లక్ష్మణ్ తదితర వడ్డెలు గద్దెలపై ప్రతిష్ఠించారు. అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్లు శ్రీజ తదితరులు పూజలు నిర్వహించారు.

### రేపు వన ప్రవేశం

మేడారం మహాజాతరలో చివరి ఘట్టం వనప్రవేశం శనివారం జరుగనుంది. శనివారం సాయంత్రం 5.00 గంటల ప్రాంతంలో వడ్డెలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును తీసుకుని వెళ్లడమే మహాజాతరలో

మిగతా 7లో..

## గొర్రెల పంపిణీ అక్రమాల కేసులో నలుగురు ప్రభుత్వ అధికారుల అరెస్ట్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో అక్రమాల కేసులో అరెస్టులు మొదలయ్యాయి. ఈ స్కాంపై విచారణ జరుపుతున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం నలుగురు సీనియర్ ప్రభుత్వ అధికారులను అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో కామారెడ్డి వెటర్నరీ ఏరియా ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ పశుసంర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతి రెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేష్‌లను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. గొర్రెల పంపిణీలో భారీగా అవకతవకలు జరిగాయనే ఆరోపణ నేపథ్యంలో ఎసిబి అధికారులు కొద్దిరోజులుగా దర్యాప్తు చేస్తున్నారు. రికార్డుల పరిశీలన, బాధితుల నుంచి వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. బినామీల పేర్లతో నిధులను దారి మళ్లించారనే ఆధారాలను సేకరించారు. ఈ కేసులో పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్ల పాత్రలపైనా ఎసిబి అధికారులు ఆరా తీస్తున్నారు. ఇటీవల కాగ్ కూడా ఈ పథకంలో భారీగా అవకతవకలు జరిగాయని తన నివేదికలో పేర్కొంది.

మిగతా 7లో..

# మరో రెండు గ్యారంటీలకు ముహూర్తం ఖరారు!

- గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు
- ఈ నెల 27 లేదా 29న ప్రారంభం
- విధి విధానాలపై సర్కార్ కసరత్తు
- అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలు పట్టాలెక్కనున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే వీటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పథకాల అమలు, విధివిధానాలపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి క్యాబినెట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలుపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 27 లేదా 29న ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచన ప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వమిచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా? ఏజెన్సీలకు చెల్లించాలా? అందుకు ఉన్న అడ్డంకులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలనీ, ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలని సీఎం చెప్పారు. ఇందుకు గాను గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
23-02-2024
2

## కాంగ్రెస్‌లో చేరిన కుర్నాపల్లి ఉపసర్పంచ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు గతంలో పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరగా కుర్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈమేరకు నవీపేట్ మండల కేంద్రంలో పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కుర్నాపల్లి మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడ్ పార్టీలో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీలో సముచిత గౌరవం లేకపోవడంతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మున్ముందు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్,శేఖర్ రెడ్డి,దభం సాయిలు, కుర్నాపల్లి అధ్యక్షుడు రాజగౌడ్, సంజయ్, హన్మంత్ రెడ్డి,అల్లాకుంట రాములు, నరేందర్, కృష్ణ రెడ్డి,రమేష్ గౌడ్,పి.శ్రీనివాస్ గౌడ్,మస్కట్ రాములు, యూత్ మైనారిటీ అధ్యక్షుడు ఇజాస్,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన

### అక్రమ ఇసుక రవాణాపై టైమ్స్ ఆఫ్ వార్తలో వచ్చిన కథనానికి స్పందించిన తహసీల్దార్ పున్నం చందర్


టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రిక బుధవారం, 21-02-2024 9
బోనకల్ మండలంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా
WEDNESDAY Page 9 21 Feb 2024
https://epaper.timesofvartha.com/clip/16514



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రాయన్నపేట గ్రామం నుండి ఇసుక రేవు నుంచి రోజుకు పదుల సంఖ్యలో ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా అదే గ్రామానికీ చెందిన కొంతమంది ఇసుక మాఫియా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని మంగళవారం టైమ్స్ ఆఫ్ వార్త కథనాన్ని చూసి బుధవారం తాసిల్దార్ పున్నం చందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్ వెంటనే స్పందించి, రాయన్నపేట ఇసుక రేవు దగ్గరికి చేరుకొని, అక్కడ ఉన్న ట్రాక్టర్ల కూపన్లను పరిశీలించిన అనంతరం తహసీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక కూపన్ కు ఒక ట్రిప్పు ఇసుక మాత్రమే అనుమతి ఉందనీ,కూపన్ లో ఉన్న సమయం ప్రకారమే తోలకాలు జరపాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌళిక సదుపాయాలను పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 19,509 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 37 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. సి.సి.కెమెరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగాలకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్ధారిత సమయంలో ప్రశ్నల పత్రాలు, జవాబు పత్రాలు, అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు. జవాబు పత్రాలను క్లోస్డ్ కంటైనర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ ఉచిత శిక్షణ ప్రారంభించిన పీడీ డీఆర్డీఏ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల అమ్రాద్ గ్రామంలో గురువారం పాడిపరిశ్రమ ఉచిత కార్యాక్రమం, నిజామాబాద్ పిడి పిఆర్డీఏ సాయి గౌడ్ ప్రారంభించారు. ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేధించి మాట్లాడుతూ,ఈ కాలంలో పాడిపరిశ్రమకు మంచి డిమాండ్ యున్నదని, పాల ఉత్పత్తి చాలా తక్కువయున్నా దని, సరైనమొతాదులో ప్రజలకు పాలు దొరకక ప్యాకెట్ పాలు వినియోగిస్తున్నారన్నారు. కనుక ఈ శిక్షణ ద్వారా మంచిమెళుకవలు నేర్చుకొని పాలాఉత్పత్తి పెంచి, స్వయం ఉపాధి పొందాలని సూచించారు. అలాగే పశువర్ధకాశాఖ జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతకాలంలో పశువుల పెంపకం తగ్గి,పాలు దొరకడం చాలాకాష్ఠమైందన్నారు. దీనికి కారణం పాల ఉత్పత్తి పై అవగాహన లేకపోవడం, పాలయొక్క ప్రాముఖ్యత, పాలలో లభించే పోషకాలగురించి సరియైన అవగాహన లేకపోవడమన్నారు. గ్రామాలలో పశువర్ధక శాఖ ఆధ్వర్యములోఅవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఐన అనుకున్నంత ఫలితాలు రావడం లేదని అన్నారు. అలాగే ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ పాడిపారిశ్రామ పై శిక్షణ తీసుకున్న వాళ్లకు రుణాలు అందిస్తామని ఈ అవకాశన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీరితోపాటు ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి, పశువర్ధక శాఖ అధికారి జగన్నత చారి,ఎస్ బి ఐ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ ఎస్ బి ఐ మేనేజర్ వినయ్ కుమార్, డిపియం రాచయ్య, డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, డాక్టర్ ఉమర్ సహెర్.తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

### అమరుల స్థూపం వద్ద ధర్నా చేపట్టిన సర్పంచులు

టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి






తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం డిమాండ్ చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చెయ్యని అభివృద్ధి పనులు తెలంగాణ గ్రామాలలోని అభివృద్ధి పనులు చేపట్టారు. పార్లమెంటు ఎలక్షన్ వరకు పెండింగు బిల్లులను చెల్లించకపోతే ప్రతి పార్లమెంట్లో పార్లమెంట్ అభ్యర్థిగా సర్పంచులు పోటీ చేస్తారని హెచ్చరించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు డంపింగ్ యార్డు గ్రామపంచాయతీ భవనాలు వైకుంఠధామాలు రైతు వేదికలు పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణాలు, వీటి యొక్క పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని, అలాగే పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు తమ పదవీ కాలాన్ని పొడిగించాలని కోరుతూ హైదరాబాదులో అమరుల స్తూపం వద్ద సర్పంచులు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల అధ్యక్షుడు మాట్లాడుతూ, కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ) నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి లక్షలాది రూపాయలను తాము వడ్డీలకు తెచ్చి అప్పులపాలయ్యామని, దీంతో కొంతమంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 31న సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున పంచాయతీ ఎన్నికలు జరిగి, నూతన పాలకవర్గాలు కొలువుదీరే వరకు తమ పదవీ కాలాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి హెచ్చరించారు. ఈ ధర్నాలలో వెలుగుపల్లి సర్పంచ్ వెంకన్న, సూర్య తండ సర్పంచ్ యాకు నాయక్, గుమ్మడవెల్లి సర్పంచ్ యాకయ్య, మంచ తండా సర్పంచ్, ఏనేకుంట తండా సర్పంచ్ వెంపటి సర్పంచ్, తుంగతుర్తి మండల తదితర గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి అన్నారు. పెద్ద మల్లారెడ్డి గ్రామంలో 25 లక్షలతో చేపట్ట నున్న సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుష్మారెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి ఆనంద్, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టెంట్ హౌస్ స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎల్లం రెడ్డి మాజీ వార్డ్ నెంబర్ పిల్లి సంతోష్, మంగలి నర్సింలు, గంగారం, బుడ్డ శ్రీనివాస్, వడ్లదేవరాజ్, వడ్ల శ్రీనివాస్, నట్ట లింగం, గణేష్, ఈశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## బొప్పారంలో సీ.సీ రోడ్లకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం బొప్పారం గ్రామంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతోచింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ. బొప్పారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమం లో చింత కాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్,పందిళ్ళపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం,బొప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ అలీం, జోన్ ఇన్‌చార్జి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు సట్టువెంకటేశ్వర్లు, పానకాల రాంబాబు, షేక్ మజీద్ షేక్ ఆదాం సాహెబ్, సట్టు రామలింగయ్య, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చిర్రా సుబ్బయ్య, జొనెబోయిన వెంకటేశ్వర్లు, కూరపాటి రాము ,బొప్పారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 23-02-2024


# త్రిముఖ కుర్చీ ఆటలో విజేతలేవరో?





- భువనగిరి మున్సిపల్ చైర్మన్ కుర్చీ కోసం మొదలైన కౌంట్ డౌన్..
- క్యాంపులలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు.
- ఏకాకిగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న బిజెపి కౌన్సిలర్లు
- కాంగ్రెస్ లో మూడుముక్కల గ్రూప్ రాజకీయాలాట..
- రెండుగా చీలిన బిఆర్ఎస్
- తమ అభ్యర్థులను గెలిపించుకుంటారా??
- భువనగిరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల తేదీ 28 కి ఖరారు.
- కౌన్సిలర్ల వేలం పాటలో విజేతలు ఎవరో?
- ఎమ్మెల్యే రాజకీయ చతురతతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంటారా ?
- ప్రజల్లో ఉత్కంఠ..

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

ఈనెల 28న భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం తేదీన ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ రాజకీయాలు వేడెక్కాయి. మెజార్టీ కలిగి ఉన్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు రెండుగా విడిపోయాయి. అందులో ఒక వర్గానికి చెందిన 8 మంది కౌన్సిలర్లను క్యాంపుకు తరలించబడ్డారు. మాజీ ఎమ్మెల్యే పైళ శేఖర్ రెడ్డి అన్యాయులైన, చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కోల్పోయిన వారు వారితో కొద్దిమంది కౌన్సిలర్లు పట్టణంలో ఉండి పరిస్థితులను గమనిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కౌన్సిలర్లను కాపాడుకునేందుకు ముఖ్య నాయకులు మినహా 11మంది కౌన్సిలర్లను ఆగ మేఘాల మీద క్యాంపుకు తరలించారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగాళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు స్థానికంగా ఉండి వారి ప్రయత్నాలు వారు కొనసాగిస్తున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గాంభీర్యంగా ఉంటూ ఏ ఒక్కరినీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కట్టబెడతానని మాటీవ్వకుండా తమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. కానీ ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి తనదైన చలిలో ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరికి కాదనకుండా వ్యవహారించడం చర్చాంశమైంది. ఇదిలా ఉండగా రాజకీయాలయతీతంగా అన్ని రాజకీయ పార్టీల 31మంది కౌన్సిలర్లు ఏకమై బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం తీర్మానం చేసి దింపేసిన విషయం తెలిసిందే. నాటి నుండి చోటు చేసుకున్న పరిణామాలను గమనిస్తే ఆరు స్థానాలు కలిగి ఉన్న భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లతో బిఆర్ఎస్ అసమర్థ నేతలు చర్చలు జరిగిన విషయం తెలిసిందే. అయితే ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి చైర్మన్ పదవి కట్టబెట్టమని కరా కండిగా తీర్చడంతో పరిస్థితులు తారుమారయ్యాయి. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా బిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లతో, స్వతంత్ర కౌన్సిలర్లతో చర్చలు జరిఎన విషయం తెలిసింది. అయితే చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌కు, వైస్ చైర్మన్ పదవి మద్దతు పలికే బిజెపి కానీ అసమ్మతి బిఆర్ఎస్‌కి గాని ఇచ్చేందుకు మౌఖిక ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల బిఆర్ఎస్, బిజెపికి చెందిన కొందరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోడంతో పరిస్థితి మారింది. ప్రస్తుతం కో ఆప్షన్ నెంబర్‌గా ఉన్న ఎమ్మెల్యే ఓటు తో పాటు 14 ఓట్ల మెజార్టీతో పాటు ఇద్దరు ఇండిపెండెంట్ కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ పటిష్ట స్థితిలో ఉన్నట్లు సమాచారం. అయితే మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎంపిక కోసం ఏర్పాటు చేయనున్న మీటింగ్‌కు 19 మంది కౌన్సిలర్‌లు హాజరైతే కోరం ఏర్పడనున్నది. వ్యూహాత్మకంగా, భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు, అసమ్మతి బిఆర్ఎస్ కౌన్సిలర్లు, ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు ఎత్తుకుపై ఎత్తు వేసినట్లేతే భువనగిరి మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సరియైన కోరం లేక వాయిదా పడవచ్చు లేక కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి చైర్మన్ పదవికి ఎన్నిక కావచ్చు లేక కాంగ్రెస్ పార్టీతో ఇతర పార్టీ కుదుర్చు కున్న ఒప్పందం మేరకు వేరే వారికి వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టవచ్చునున్న ఊహగానాలు పట్టణంలో దావనంగా చర్చకు దారితీసింది. క్యాంపులలో జరిగిన ఒప్పందాల మేరకు స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్ పదులను కైవసం చేసుకునే ఆస్కారాలు మెండుగా ఉన్నాయి. పట్టణ రాజకీయ వర్గాలలో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి.

## ఒంగోలును నేడు సిఎం వైఎస్ జగన్ పర్యటన

### 25 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం

**అమరావతి,ఫిబ్రవరి22:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రకాశం జిల్లా ఒంగోలులో పర్యటించనున్నారు.. ఒంగోలు నగరంలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు సీఎం జగన్.. ఇక, ఒంగోలు పర్యటన కోసం.. రేపు ఉదయం 9.40 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరనున్న ఆయన.. ఉదయం 10.20 గంటలకు ఒంగోలులోని అగ్రహారం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.30 ఒంగోలు తాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. 11.25 నుంచి 12.25 వరకు సీఎం జగన్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తిరిగి మధ్యాహ్నం 12.45 గంటలకు తాడేపల్లికి తిరుగు ప్రయాణం అవుతారు.. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తారు. గత కొద్ది కాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న ఒంగోలు పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తిచేశారు. ప్రభుత్వం తొలివిడత 70 కోట్ల నగదును విడుదల చేసింది.. అయితే, ఆ తర్వాత రెండవ విడత నగదు విడుదలలో జాప్యం జరగటంతో ఒంగోలులో వైసీపీ పట్టాలు ఇవ్వలేదని పెద్దఎత్తున టీడీపీ విమర్శలకు దిగింది.. దీంతో సీరియస్ గా తీసుకున్న బాలినేని.. పలుమార్లు సీఎం జగన్ ను కలసి పరిస్థితి తీవ్రతను వివరించారు.. 25 వేల మందికి పట్టాలు పంపిణీ చేయలేక పోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని కూడా ప్రకటించారు.. దీంతో సీఎం జగన్ పట్టాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ప్రభుత్వం ఒంగోలులో పేదలకు పట్టాలు పంపిణీ చే సేందుకు అవసరమైన భూ సేకరణకు, లే అవుట్‌లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం 231 కోట్లు మంజూరు చేసింది.గతంలో చెప్పినట్టుగానే ఇప్పటికే పేదలకు పంపిణీ చేసేందుకు పట్టాలను కూడా సిద్ధం చేశారు. సీఎం జగన్ చేతులు మీదుగా ఒంగోలులో అర్హులైన ప్రజలందరికి ఇళ్ల పట్టాలు అందించనున్నారు. మరోవైపు ఒంగోలు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు 350 కోట్ల రూపాయల ప్రాజెక్టును కూడా సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో నగర ప్రజల దాహార్తి కూడా తీరనుంది.. ప్రాజెక్టు పూర్తయితే ఒంగోలు ప్రజలకు ప్రతీరోజు తాగునీరు అందించే అవకాశం ఉంది.. సీఎం జగన్ పర్యటనకు సంబంధించి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు..

## ఆర్గొండలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త – రాజంపేట



రాజంపేట మండలం ఆర్గొండ గ్రామం అభివృద్ధిలో భాగంగా ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ సహాయంతో ప్రత్యేక నిధులు కేటాయించడంతో సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చౌదరి రాజు, ఉపాధ్యక్షులు సాయిలు, ఏఈ కల్పన, గ్రామ సెక్రటరీ లక్ష్మన్, సీనియర్ నాయకులు శివయ్య, లక్ష్మన్, నారాయణ, రాజు, చంద్రం, ఎర్ర ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా భక్కి సంధ్య బాల్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి నియోజక వర్గం రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బక్కి సంధ్య బాల్ రాజ్ బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. బక్కి సంధ్య గతంలో రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి ఇంతకుముందు ఉప సర్పంచ్ గా వ్యవహరించారు. బీజేపీ మహిళా మోర్చా రాజంపేట మండల అధ్యక్షురాలిగా, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గా పని చేసి, ఇప్పుడు నూతనంగా రాష్ట్ర కార్యదర్శి గా భాధ్యత తీసుకున్నారు. ఈ సందర్భంగా బక్కి సంధ్య మాట్లాడుతూ మహిళ మోర్చ రాష్ట్ర కార్యదర్శి గా నియమించిన రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పరెడ్డి, నా పై నమ్మకంతో ఈ భాధ్యత ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి, పార్టీ లో చేరిన రోజు నుండి వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తారకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పని చేస్తానని, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు చెప్పి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మోదీ నాయకత్వములో పని చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకోవడంలో, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కావటం కోసం శాసన సభ్యులు వెంకట రమణ రెడ్డితో కలిసి పని చేస్తానన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలు సక్రమంగా అమలు జరగాలి

### జడ్పీ సీఈవో వి.అప్పారావు

టైమ్స్ ఆఫ్ వార్త – మోతె



కోదాడ మోతె ప్రతి గ్రామంలో పసి పిల్లలకు కేంద్రం గా ఉండే ఆంగన్ వాడి కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో వి వి అప్పారావు అన్నారు. గురువారం మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం సిసీ రోడ్లు పనులు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పిడర్ ఛానల్ పనులు సందర్శించిన అనంతరం యంపిడిఓ కార్యాలయం లో ఆయన విలేకులతో మాట్లాడారు ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో పిల్లల ఎదుగుదల తో పాటు పరిసరాల పరిశుభ్రత పిల్లల ఆరోగ్యం త్రాగు నీటి కొరత లేకుండా విద్యుత్ సౌకర్యం పిల్లల కు అవసరమయ్యే ప్రతి అవసరం గుర్తించి సమకూర్చి పిల్లల ఎదుగుదల సరిగ్గా ఉండే విధంగా చూసుకోవాలని పసి పిల్లలు దేశ సంపదగా చూడాలని కోరారు. ఇప్పటి వరకు అంగన్వాడీ కేంద్రం లో త్రాగు నీటి టాయ్ లెట్స్ సౌకర్యాలు వెంటనే కల్పించాలని యంపిడిఓను ఆదేశించారు. నాలుగు రోజులలో సౌకర్యం కల్పిస్తామని యం పిడిఓ హారి సింగ్ తెలిపారు. సిసీ రోడ్లు పనులు క్వాలిటీ తో చేయాలని సిమెంట్ తక్కువ కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి టి సీతారాం, యంపిడిఓ హరిసింగ్ సుపరిండెంట్ వెంకటచారి ఏపిఓ నాగేష్, కార్యదర్శి కె కల్పన ఈసి శ్రీ హరి, అంగన్వాడీ టీచర్ డి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందబోతున్న అధికారికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి:



సింగరేణిలో కార్పొరేట్ సర్వే జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, ఈనెల చివరన పదవీ విరమణ పొందబోతున్న పిఎస్కె రవి గురువారం ఏరియాను సందర్శించిన సందర్భంగా, ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం కార్యాలయ అధికారులు, సర్వే అధికారులు ఆయనకు పుష్పాగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కార్పొరేట్ సర్వే జిఎం గా పిఎస్కె రవి సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఐఈడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖపై ప్రత్యేక సమీక్ష

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి



హైదరాబాద్ సెక్రటేరియట్ లో మహమ్మద్ షబ్బీర్ అలీ ఛాంబర్‌లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో బిసి శాఖ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 82 బీసీ సంక్షేమ హాస్టల్ భవనాల గురించి 500 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ కమీషనర్ బాల మాయదేవి, బీసీ కార్పొరేషన్ సి ఈ ఓ అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులలో అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రానున్న పార్లమెంట్ ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల విధులపై అదనపు కలెక్టర్ అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పొరపాట్లు జరగరాదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అధికారుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో జరిగే పనులపై దృష్టి పెట్టి అవగాహన పొందాలని, పొరపాట్లకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వరాదన్నారు. సిబ్బంది తెలియని విషయాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, తద్వారా విధులను ఫర్ఫెక్ట్ గా నిర్వర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటరమణ, ఎన్నికల విభాగం అధికారి తాసిల్దార్ పవన్ కుమార్, రమణి, రంజిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన ఎంపీటీసీ

టైమ్స్ ఆఫ్ వార్త – భిక్కనూరు



బిక్కనూరు నూతన ఎంపీడీవో సంతోష్ రెడ్డిని పెద్ద మల్లారెడ్డి ఎంపిటిసి సభ్యుడు కోదూరి సాయి గౌడ్ గురువారం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



టైమ్స్ ఆఫ్ వార్త – భిక్కనూరు

బిక్కనూరు మండలంలోని రైతులకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని డిప్యూటీ తహసిల్దార్ రోజా చెప్పారు. బుధవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఎంపిటిసి సభ్యుడు కోడూరు సాయ గౌడ్ డిప్యూటీ తహసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
23-02-2024


## ఫలితాల సాధనకు ఇష్టపడి చదవాలి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఇష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఫలితాల సాధన పై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు లక్ష్యంతో చదవాలని ఉద్బోధన చేశారు. ఇలాంటి అవకాశాలు మళ్లీ మళ్లీ రావని చేజారి పోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఉన్నత విద్యలో రాణించేందుకు పదవ తరగతి ఫలితాలు ఎంతో ఉపయోగపడతాయని భవిష్యత్తు కూడా ఉజ్వలంగా ఉంటుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల లక్ష్యాల సాధింపుకు దోహదపడతాయి అన్నారు. ఉత్తమ ఫలితాల సాధన తో తల్లిదండ్రులకు గౌరవం తో పాటు పాఠశాలకు ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ నరసింహారావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందాలి



టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి:

విద్యార్థిదశలోనే క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించుకునేందుకు విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ సూచించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడ్ న్ పావెల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆలోచన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై , బెడ్ న్ పావెల్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, సర్వమత సమ్మేళనం ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్కౌట్ అండ్ గైడ్ వ్యవస్థాపకుడు బెడ్ న్ పావెల్ పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 22న ఆలోచన దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా అందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దామనే సందేశాన్ని ఆయన ఇచ్చారన్నారు. పిల్లలలో అపార శక్తి ఉందని గ్రహించి, చిన్నప్పటి నుండే వారిలో దేశభక్తి సేవా భావం పెంపొందించగలిగితే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చునని విశ్వసించి, స్కౌట్ అండ్ గైడ్స్ ని స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, స్కౌట్ మాస్టర్ శక్తి కుమార్, గైడ్స్ మాస్టర్ కల్పలత, పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల ఫాసిస్ట్ హంతక దాడిని ఖండించండి

### హర్యానా ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

### కాల్పుల్లో పాల్గొన్న పోలీసులను విధుల నుండి తొలగించాలి.

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లా లోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ మరణించాడని నిదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన (పంటకు ఎం.ఎస్.పి ) పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీక రణను నిలుపుదల చేయాలని, కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని, మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిగాఉపసంహరించుకోవాలనికోరారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటంలో మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ ,కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిదర్శనమనిఆయన అభిప్రాయపడ్డారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటంతో సాగు చట్టాల ఉపసంహరణకు, రైతుల పంటలకు ఎం ఎస్ పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా, తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమైన ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి, నిర్బంధం, అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదనిఅన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించవలసిందిగా ప్రజలను, ప్రజాస్వామిక వాదులను మేధావులను

# మిరప పంటల్లో ఆర్మచుర మందుతో అదిక దిగుబడులు

### మిరప తెగుళ్ల నివారణకు ఆర్మచూర గొప్ప ముందు

### గానుగపాడు గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు

టైమ్స్ అఫ్ వార్త – చంద్రుగొండ






మిరప పంటల్లో వచ్చే తెగుళ్లను నివారించడంలో ఆర్మచుర గొప్ప మందని రీజినల్ మార్కెటింగ్ మేనేజర్ జాజా హరికృష్ణ అన్నారు. ప్రముఖ పురుగు మందుల కంపెనీ జీవాగ్రో లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం గానుగపాడు గ్రామంలో మిరప పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా ఆర్మచుర అనే తెగుళ్ల మందును వాడిన మిరప పంటల వద్దకు రైతులను తీసుకెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కంపెనీ వారు మాట్లాడుతూ.. ఆర్మచుర మందు ఎకరానికి 240 మి లీ పిచికారి చేయడం ద్వారా మొక్క ఎదుగుదల, అధికకొమ్మలు, పూత, బరువైన నాణ్యమైన కాయలు, మంచి ఎరుపు రంగు కలిగిన కాయలు, ధృడమైన తొడిమలుతో పాటు తెగుళ్లను పూర్తిస్థాయిలో నిర్మూలించడం జరుగుతుందన్నారు అలాగే తాలు కాయలను గణనీయంగా తగ్గిస్తుందన్నారు. అదేవిధంగా జివాగ్రో కంపెనీ అల్టిమేర్ మందును ఎకరానికి 50 మి లీ పిచికారి చేయడం ద్వారా తామర పురుగు, పచ్చ పురుగు, లద్దెపురుగులను, సమర్థవంతంగా నివారించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు టెర్రిటరీ మేనేజర్ రజనీకాంత్, ఫీల్డ్ సేల్స్ ఆఫీసర్ చిర్రా రవి, యు ప్రభాకర్ రావు, కంపెనీ ప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఖమ్మం -ధ్వంసాలాపురం గ్రామం వద్ద ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలి

### రైతులు ఆందోళన



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



గ్రీన్ ఫీల్డ్ హైవే రావటంతో తమ గ్రామాలకు మంచి జరుగుతుంది అనే నమ్మకం తో తమ కోట్ల రూపాయల విలువైన భూమిని గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇచ్చామని, ఐనప్పటికీ ఖమ్మం -ధ్వంసాలాపురం గ్రామం వద్ద ఎగ్జిట్ పాయింట్ ఇవ్వక పోవటం తో ఆగ్రహించిన రామకృష్ణాపురం, ధ్వంసాలాపురం గ్రామాలకు చెందినిన సుమారు 200 మంది రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. అంతేగాక గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను నిలిపి వేసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భముగా రైతులు మాట్లాడుతూ తమ గ్రామాలకు మంచి జరుగుతుంది అనే ఉద్దేశ్యంతో తాము తమ భూములు ఇచ్చామని చివరకు మాగ్రామాల కు సంబంధం లేకుండా ఎగ్జిట్ పాయింట్ ఇవ్వక పోవటం బాధాకరం అని అన్నారు. ఈ జాతీయ రహదారి తమ గ్రామా ప్రజల కోసం కాకుండా ఇతరుల కోసం ఐతే తమ భూములు ఎందుకు ఇస్తామని , ఇంత అన్యాయం, ఈ నిర్లక్ష్యం ఎక్కడైనా ఉందా వారు ప్రశ్నించారు. పక్కనే గ్రీన్ ఫీల్డ్ హైవే వెళుతున్న చింతకాని, బోనకాల్ , మధిర, ముదిగోండ మండలలొ ప్రజలుఎవరికీ ఎక్కా, దిగా ఛాన్స్ లేదని రైతులు అన్నారు. తమ సమస్యలను జిల్లా మంత్రులు, ఎంపీ చెప్పమని వారి మాటలను ఆదేశాలు సైతం లెక్కచేయ కుండా నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఉంటున్నారు అని రైతులు అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి పొరుగునే ఉన్న తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు దారి చేసే ప్రధాన రహదారి అని ఇప్పటికే ఉన్న రోడ్ నుంచి కొత్తగా వేసే నేషనల్ హైవే కి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో బొనకల్ రోడ్డు కలుపుతూ ఖమ్మం -ధ్వంసాలాపురం గ్రామం వద్ద ఎగ్జిట్ పాయింట్ డిమాండ్ చేసారు. లేని పక్షంలో నిర్మాణ పనులు అడ్డుకుంటాం రైతులు హెచ్చరిం చారు. ఇప్పటికైనా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు వాకా సితారామిరెడ్డి, పిన్నెల్లి శ్రీ ను, కురుగుంట్ల నరసింహ రెడ్డి, కురుగుంట్ల అప్పిరెడ్డి,మందడపు ప్రభాకర్ రెడ్డి,మందడపు రామకృష్ణ రెడ్డి,ముందడపు బ్రహ్మ రెడ్డి,గాదే నర్సయ్య,శెట్టీ మోహన్ రావు,పోతురాజు ఉపేంద్ర, ఓర్స నవీన్,మేడరపువేంకటేశ్వర్లు మరియు రామకృష్ణాపురం, ధ్వంసాలాపురం, చింతకాని, బోనకల్, మదిర, ముదిగోండ మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన మండేపూడి



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

తెలంగాణ నుంచి రాజ్యసభ కు ఏకగ్రీవంగా ఎన్నికైన ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి అసెంబ్లీలో రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల సర్టిఫికెట్ స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండేపూడి అప్పారావు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.

## సి.సి రోడ్డు శంకుస్థాపన చేసిన నాయకులు, అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

రైల్వే కాలనీ గ్రామంలో ఎన్ఆర్ఇజియస్ నిధులతో మంజూరైనా 7.50 లక్షల రూపాయల సి.సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్ట్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు , యం.పి.పి కోపూరి పూర్ణయ్య, రైల్వే కాలనీ గ్రామ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు ,యూత్ అధ్యక్షులు బందెల నాగార్జున ,కొప్పుల గోవిందరావు ,చట్టు వెంకటేశ్వర్లు ,నాగులవంచ గ్రామ అధ్యక్షులు కంభం వీరబద్రం , గంట బాబు ,గంధం వెంకటరత్నం, మాజీ సర్పంచ్ పరిటాల యలమంద ,పంచాయితీ కార్యదర్శి విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాతృభాషా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష తెలుగు యొక్క గొప్పతనాన్ని మాతృభాష నేర్చుకోవటం వల్ల కలుగు ప్రయోజనాన్ని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. స్థానిక భాష వారి గుర్తింపులో ముఖ్యమైన భాగం అనీ ఇది తెలుగు భాష కావటం మనకు గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు. మాతృభాషను బాగా నేర్చుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ స్వంత గుర్తింపును పొందవచ్చు అన్నారు . ఇది ప్రపంచంలోని విభిన్న సంస్కృతుల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగిస్తుంది అన్నారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కఠిన పదాల డిక్టేషన్ , మంచి దస్తూరి, చిత్రలేఖనం, మాతృభాష ఆవశ్యకత అనే అంశంపై వ్యాస రచన, పద్యాలు రాగ భావ యుక్తంగా ఆలపించడం, తెలుగు వారందరం తెలుగులోనే మాట్లాడదాం, కథ చెప్పటం అనే అంశాలపై ప్రతిభ పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, తెలుగు ఉపాధ్యాయురాలు బోళ్ళా రేణుక, ఉపాధ్యాయులు గోపి, వినీల, కిరణ్, పార్వతి, భీమల్, శ్రీనివాస్, సుజాత , రాధా, త్రివేణి, రాశి , శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో బోరు ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి రామకృష్ణాపురం అంబేద్కర్ నగర్ లో1 బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సకినాల అంజయ్య సొసైటీ డైరెక్టర్ నరసింహారావు 12 వార్డు మెంబర్ హుస్సేన్, జయరాజు, రవీందర్, ఉపేందర్, సురేష్ ,లాలు, రామారావు, శివ ,బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
23-02-2024


# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం స్వామివారి కల్యాణం వైభవోపేతంగా జరిగింది.ఆలయ ఆవరణలో స్వామి వారి కల్యాణ మహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి లక్ష్మి దేవితో వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ మహొత్సవానికి వివిధ గ్రామలనుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దీవెనలు పొం దారు. ముందుగా సతి సమేతుడైన స్వామివారిని పల్లకిలో బాజా బజంత్రీల మధ్య కల్యాణ మండపానికి తీసుకువచ్చారు.లక్ష్మీ నరసింహస్వామి వారికి ఆలయ ఈఓ, గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తాళికట్టు కార్యక్రమం నిర్వ హించారు. అలాగే యజ్ఞ హొమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఏసీ సుప్రియ, ఇన్స్పెక్టర్ కమల,ఎంపీటీసీ సంజీవ్, సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్, మాజీ ఉపసర్పంచ్ విజయ్,మాజీ చైర్మన్లు విజయ్ గౌడ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మిద్దె చిన్నయ్య, ఉప్పుసురేష్, రఘు,మహిళలు, భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.





# బీడీఎస్ సెకండియర్‌లో ఫస్ట్ క్లాస్ సాధించిన నమితకు ఆర్థిక సహాయం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మేఘన డెంటల్ కాలేజీలో బి డి ఎస్ సెకండియర్ లో ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించిన నమితకు నిజామాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నగరంలోని ఓ పేద కుటుంబానికి చెందిన నమిత తన పై చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ఎగ్జిబిషన్ సొసైటీ గుర్తించింది. నమిత కు తండ్రి లేకపోవడం, తల్లి అక్కడక్కడ పనిచేస్తూ ఆ బిడ్డను చదివించే స్తోమత లేకపోవడంతో ఎగ్జిబిషన్స్ సొసైటీ వారు గుర్తించి గత సంవత్సరం ఫస్ట్ ఇయర్ చదువు కోసం హైదరాబాద్ కు చెందిన విజయ్ అగర్వాల్, కేశవ్ చెరో 25 వేల రూపాయలను అందజేసి ఆమె చదువుకు ఆర్థిక సహాయాన్ని అందజేసి తోడ్పాటును అందించారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించడం పట్ల ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు డి. నర్సింలు, జనరల్ సెక్రెటరీ బంటు రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు లక్కం రెడ్డి, జాయింట్ సెక్రెటరీ భక్తవత్సలం (ఢిల్లీ) తదితరులు పాల్గొని నమితను ఆశీర్వదించి అభినందించారు.



# అంతర్జాతీయ సైక్లింగ్ ఛాంపియన్షిప్‌లో అఫీషియల్ విజయ్ కాంత్ రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



న్యూఢిల్లీలో జరుగుతున్న 43వ సీనియర్, 30వ జూనియర్ ఆసియా ట్రాక్ అండ్ 12వ పార ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంతారావు అఫీషియల్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 21 నుంచి 26 వరకు న్యూఢిల్లీ లోని ఇందిరా గాంధి స్టేడియంలో ఈ టోర్నీ జరుగుతోంది. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా కార్యదర్శి అయిన భూలోకం విజయ్ కాంత్ రావ్ సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఫీషియల్ గా ఎంపిక చేశారు. ఈ పోటీలలో ఆసియా ఖండం లోని 18 దేశాల సైక్లిస్టలు పాల్గొంటున్నారు. ఈ మేరకు సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ మనిందర్ పాల్ సింగ్ విజయ్ కాంత్ రావు ను అఫీషియల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విజయ్ కాంత్ ఎంపిక పట్ల రాష్ట్ర సైక్లింగ్ సంఘము అధ్యక్షుడు పీ. మల్లా రెడ్డి, జిల్లా సైక్లింగ్ సంఘము అధ్యక్షుడు జి. వి. కృపాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, రాజ్ కుమార్ సుబేదార్, జిల్లా ఒలింపిక్ సంఘము అధ్యక్ష, కార్యదర్శి ఈగ సంజీవ రెడ్డి, నర్నర్సయ్య, రెవెన్యూ ఉద్యోగుల సంఘము అధ్యక్షుడు రామన్ రెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావ్, సైక్లింగ్ సంఘము సభ్యులు, రాకేష్ కుమార్, శరత్ గౌడ్, దుర్గ మల్లేష్, నరేష్ కుమార్, దివాకర్ రావ్, గడ్డం రవి, బి. వినోద్ తదితరులు విజయ్ కాంత్ రావును అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం హెచ్ఓ..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





చిన్నారులను కంటి సమస్యల నుండి కాపాడేందుకు 6 నెలల చిన్నారుల నుండి విటమిన్" ఏ" ఇవ్వడం జరుగుతుందని ఈ నెల11నుండి 19వరకు ఎడపల్లి మండలంలో 3039 మంది చిన్నారులకు విటమిన్ ఏ ఇవ్వడం జరిగిందని డిప్యూటీ డిఎం హెచ్ఓ విద్య అన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బుధవారం వాక్సినేషన్ డే కావడం వల్ల పిహెచ్సికి వచ్చిన వారిని, గర్భిణీలను సౌకర్యాలపై, సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎడపల్లి మండలంలో కొనసాగిన విటమిన్ ఏ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మొత్తం 3039 మంది చిన్నారులకు వేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మార్చ్ 3,4,5 తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం ఉందని దీనికి అన్ని శిక్షణలు పూర్తయ్యాయని అన్నారు. దీనికి గాను మండలంలో25 బూత్ లు, 4 ట్రాన్సిస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే ఒక మొబైల్ టీమ్ పనిచేస్తుందన్నారు.పోలియో చుక్కలు వేయించిన పిల్లలకు కూడా ఆరోజుల్లో మళ్ళీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పోలియో టార్గెట్ ను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో రవి,మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి సెపక్ తాక్రా ఎంపికల ప్రక్రియ పూర్తి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



నిజామాబాద్ జిల్లా సెపక్ తాక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల ప్రక్రియ పూర్తయింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి, నిర్వహణ కార్యదర్శి చామకూర బాగ రెడ్డి ఆధ్వర్యంలో మోపాల్ లోని ప్రెసిడెంట్ స్కూల్ గ్రౌండ్ లో ఈ ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపికల్లో పాల్గొన్న వారిని జూనియర్, సబ్ జూనియర్ విభాగాలలో బాలబాలికలకు వేరువేరుగా ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్లు ఈనెల 24, 25 తేదీలలో నల్గొండ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తాక్రా ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెన్సి స్కూల్ ప్రిన్సిపల్ పవన్ కుమార్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలోనూ ఇదే స్ఫూర్తితో ప్రాతినిధ్యం వహించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులను తమ పాఠశాల యాజమాన్యం తరపున ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరేవరకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ క్రీడాకారిని దీపిక, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీనివాస్, సరళ, సయ్యద్ నబీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికైన జట్టు సభ్యుల వివరాలు

జూనియర్ బాలుర విభాగంలో ఉదయ్ కుమార్, హనోక్, రాహుల్, జైల్ సింగ్, నెహ్రూ. బాలికల విభాగంలో రిక్కిరెడ్డి, శ్రీజ, శ్రేష్ట, లాస్య ప్రియ, అక్షర, లాస్య శ్రీ, రిషిత. సబ్ జూనియర్ బాలుర విభాగంలో భవిక్, ప్రణయ్, వంశీ, మిథున్ తేజ, సాత్విక్, అర్జున్. బాలికల విభాగంలో వర్షిని, యోగేశ్వరి, మన్విత, మన్వి, భవ్య శ్రీ రెడ్డి ఎంపికయ్యారు. గాదరి సంజీవరెడ్డి, శ్రీనివాస్, సరళ, కళ్యాణ్ కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించనున్నారు.



# పోలీస్ శిక్షణ అనేది ఇంటి నిర్మాణానికి పునాదివంటిది

**నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ సింగేనివార్..**







**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

పోలీస్ పైఎన్నో భాద్యతలు గలవని అన్ని శాఖలకన్న ఎక్కువ మంది సిబ్బంది పోలీస్ శాఖలో ఉంటారని, పోలీసులకు శిక్షణ అనేది ఇంటినిర్మాణానికి పుణాదిలాంటిదని పుణాది బాగుంటే ఇంటి నిర్మాణం అంతా బాగుటుందని సీపీ కల్మేశ్వర్ సింగే నివార్ పేర్కొన్నారు.బుధవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాన్కంపేట్ గ్రామశివారులో గల నిజామాబాద్ కమీషనరేటు పోలీస్ శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎంపికైన స్టయిపండరీ క్యాడెటు ట్రేయిని కానిస్టేబుల్స్ కు 9 నెలల శిక్షణకై కరీంనగర్, జగిత్యాల్, ములుగు జిల్లాల నుండి వచ్చిన సివిల్ విభాగానికి చెందిన 195 మంది పురుష అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగేనివార్ విచ్చేసారు. ఈ మేరకు ముందుగా పోలీస్ సిబ్బంది నుండి పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శిక్షణ పొందుతున్న సిబ్బందిని ఉద్దేశించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ... నేటి సమాజంలో రకరకాల మోసాలను, నేరాలను అరికట్టాలంటే శిక్షణ పొందే సమయంలో సిబ్బంది క్రమశిక్షణతో, శిక్షణ పూర్తి చేయాలని అప్పుడే ఇలాంటి నేరాలను అరికట్టడం జరుగుతుందని, వివిధ ఉన్నత చదువులు చదివిన యువకులు ఎమ్ఎస్, బిటెక్, డిగ్రీ పొంది ప్రజలకు సేవలు అందించే అవకాశం ఉన్న పోలీసు వృత్తిని ఎంచుకోవడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతీ ఒక్కరూ సమాజానికి ఏం చేయాలి అనేది ఆలొచించి విధులు ప్రారంభించాలని, సమాజంలో శాంతి భద్రతలు బాగుండాలన్న, అభివృద్ధి చెందాలన్న ముఖ్యంగా అక్కడ పోలీస్ విధులు ప్రధానం అని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటే సిబ్బంది చక్కని విధులు నిర్వహించాలనికోరారు. అందరూ యునిఫాం సర్వీసులా ఒకే మాదిరిగా ఆలోచించి సేవలు అందించాలని, సమాజంలో అమలు చేసే చట్టం ఒకే మాదిరిగా ఉండాలని, అందుకే క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని అన్నారు. ప్రతీ ఒక్కరికీ పర్యానాలిటి అంటేనే క్రమశిక్షణ అని గుర్తుకురావాలని, మున్ముందు ఎన్నో చాలెంజ్లను, సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుందని, అన్నింటిని దృఢనిచ్చయముతో ఎదుర్కోవాలని, వీటి కోసం తప్పకుండా ఈ 9 నెలల శిక్షణ కాలంలో నేర్పిస్తారని అన్నారు. ప్రతీ ఒక్కరు క్రమశిక్షణ అలవర్చుకోవాలని అంతేకాకుండా ప్రతీ ఒక్కరు మంచి ఆత్మవిశ్వాసం, అన్నింటికి కట్టుబడి నియమ నిబద్ధతతో ఉండడం కూడా ప్రతీ ఒక్కరికి చాలా అవసరం అని చెప్పారు., ఎవ్వరు కూడా ఎలాంటి అపోహాలు లేకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ప్రతీ ఒక్కరు ఎల్లప్పుడు 24 గంటలు సేవలు అందించాలన్నారు, ప్రస్తుతం ప్రజలలో చైతన్యం పెరిగి తమ హక్కుల పై, చట్టాలపై అవగాహన పెరిగిందని కనుక ప్రతిఒక్కరు ఉద్యోగ భద్రతగా విధులు నిర్వహిస్తు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ గురించి ప్రతీ ఒక్కరం మంచి ఉద్దేశ్యంతో ముందుకెల్లాలని, అందుకోసం ప్రజలతో సత్సంబందాలు ఏర్పాటుచేసుకోవాలని, శిక్షణ కాలంలో ప్రతి ఒక్కరు మానసికంగా, శారీరకంగా శిక్షణ పొంది ప్రతిభ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ప్రతి పోలీసు మానిసిక, శారీరక శిక్షణలకు సిద్దంగా ఉండాలని, శిక్షణ నియమనిబంధనలను ప్రతిఒక్కరు పాటించాలని, శిక్షణ కాలంలో నేర్చుకున్న నియమ నిబంధనలుశిక్షణ అనంతరం కూడా ప్రతి ఒక్కరు తూ.చ తప్పకుండా తమసర్వీసు మొత్తం ఇదే విధంగా పాటించాలాని కోరారు. పోలీస్ పరిపాలన విభాగం గురించి క్షుణ్ణంగా ఈ 9 నెలల కాలంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రజలలో మంచినమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం నిజామాబాద్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ఎస్ జయ్ రామ్ (శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్) మాట్లాడుతూ... శిక్షణ ప్రారంభం కంటే ముందు సామాన్య పౌరులుగా ఉన్న మీరు నేడు పోలీస్ కుటుంబంలో సభ్యులుగా మారారని అన్నారు. ప్రతీ ఒక్కరి వేష బాషల్లో మార్పులు రావాలని, శిక్షణ సమయంలో ఇండోర్,అవుట్ డోర్ తరగతులు ఉంటాయని, శిక్షణ సమయంలో భోజనం , వైద్య అంశాలలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ (ఎ.సి.పి ) టియస్. శ్రావణ కుమార్, నిజామబాద్, ఆర్మూర్ , బోధన్, సిసిఆర్బి, ట్రాఫిక్ ఎసిపిలు ఎల్. రాజా వెంకట్ రెడ్డి , బస్వారెడ్డి, పి. శ్రీనివాస్, ఎ. రవీందర్ రెడ్డి ,నారాయణ, పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా సరళ, సిటిసి రిజర్వు ఇన్స్పెక్టర్స్ కె.శ్రీనివాస్, రమేష్ (హెడ్క్వార్టర్స్), సిఎల్ఐలు, ఎఎల్ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరుగా ఇందూరు యువత

### అనారోగ్యంతో మృతిచెందిన యాచకురాలికి బాధ్యతగా అంత్యక్రియలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నేటి సమాజానికి ఇందూరు యువత మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్నారు. తన వారు కాకపోయినా అంతకుమించిన బాధ్యతతో అంత్యక్రియలు నిర్వహించేందుకు అంగీకరించడంలో నిరాకరించిన సందర్భాలు లేవు. అందరూ ఉన్నా అంత్యక్రియలు నిర్వహించేందుకు నువ్వా.. నేనా... అనుకునే నేటి రోజుల్లో అలాంటి దుర్భర స్థితిలో ఉండి ఆర్థిక స్తోమత లేని, అనాథలు ఎందరో ఉన్నారు. వారందరికీ అన్నితామై సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తూ ఆ కుటుంబంలో లేని బాధ్యతను తమ భుజస్కందాలపై మోస్తున్నారు. ఇందులో భాగంగా అనారోగ్యంతో ఉదయం తులసమ్మ అనే యాచకురాలు (55) రైల్వే క్వాటర్స్ వద్ద మృతిచెందింది. అప్పటికే ఆమె మెఖమంత చీమలు, పురుగులుపట్టి ఎవరు దగ్గరికి వెళ్లలేని దుస్థితి అది. మరణించిన యాచకురాలికి భర్త ఉండటం, తాను యాచకుడు కావటంతో అంత్యక్రియలు తన భార్యకు చేయలేని పరిస్థితి ఉందని, వృద్ధాప్యంతో ఏ పని చేసుకోలేకున్నానని, అనాథలుగా రోడ్లపై ఉంటున్నామని, అంత్యక్రియలు చేయలేని స్థితిలో ఉన్నానని విషయాన్ని గుర్తించారు. దీంతో 3వ ఠాణా ఏస్.ఐ ప్రవిణ్ ను కోరగా వెంటనే ఆయన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అంత్యక్రియలు నిర్వహించమని కోరారు. వారి పరిస్థితిని వివరించారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ అంగీకరించి ముందుకు వచ్చింది. నిజామాబాద్ నగరంలోని దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం కాసుల సాయితేజ, మద్ది గంగాధర్, జయదేవ్, వినోద్, రాజు, 3వ ఠాణా పోలీస్ సిబ్బంది రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పట్టణంలోని నడి ఊర్ల హనుమాన్ ఆలయ అభివృద్ధికి 25వేల ఒకవంద 16 రూపాయలను దాత లు విరాళంగా అందజేశారు. పట్టణంలోని చావిడి దగ్గర నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ హనుమాన్ సమేత శివ పంచాయతన స్థిర ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాసూల్ సాయిలు జ్ఞాపకార్థంగా మాసూల్ ప్రసాద్ కుటుంబ సభ్యులు బుధవారం 25వేల ఒక వంద 16 రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బాగారెడ్డి యాదవ్, కోశాధికారి వెంకటి, మాసూల్ శ్రీను, రుద్రసత్యం, శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన అపురూప వెంకటేశ్వర స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ శివారులో గల,అపురూప వెంకటేశ్వర స్వామి, పుష్కర బ్రహ్మోత్సవాలు గురువారం 22 - 2 -2024 నుండి వచ్చే గురువారం 29 -02- 2024. వరకు ఉత్సవాలు నిర్వహించబడుతాయని .ఆలయకమిటి ఛైర్మేన్ అమృతలత రెడ్డి తెలిపారు. మొదటి రోజు గురువారం ఉదయం 9-00 గంటలకు సుప్రభాత సేవ, ప్రతః కాలార్చన, ఉత్సవారంభ స్నపనము, మహానివేదన, నీరాజనం, సాయంత్రం 5- 30 గంటలకు శ్రీనివిష్ణ సహస్రనామస్తోత్ర పారాయణం, సభాపార్తన,శ్రీ విశ్వవిక్షేనఆరాధన, పుణ్యహవాచనం, రాక్షబంధనం, ఋత్విక్ వరణ,మృత్సం గ్రహణ, అంకురార్పణ, వైనతేయ ప్రతిష్ట, నివేదన, నిరాజనం పండితులు జరిపించారు

## మనం జీవించడం గొప్ప కాదు..

## ఇతరులకు సహాయాన్ని అందించి జీవించడమే గొప్ప

### ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కే. విజయలక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మానవులంగా జన్మించిన ప్రతి ఒక్కరు మనం జీవించడం తోనే సరిపెట్టుకోకుండా మన చుట్టుపక్కల ఉన్న ఇరువుపొరుగు వారికి సహాయ సహకారాలు అందించి మనతోపాటు సమానంగా వారు సైతం జీవించే విధంగా సహాయ సహకారాలను అందించడమే గొప్ప విషయం అని ఇన్నర్ విల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ కే. విజయలక్ష్మి అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డిచ్పల్లి లోని మానవతా సదన్ లో చదువుతున్న అనాధ విద్యార్థుల సహాయార్థం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామా బాద్ ఆధ్వర్యంలో నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాధరణ పొందుతున్నారని వారిని ప్రశంసించారు. మహిళలంతా కలిసి ఒక బృందంగా ఏర్పడి ఇన్నర్ విల్ క్లబ్ బ్యానర్ కింద చేపడుతున్న సేవా కార్యక్రమాలు నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా సమాజంలోని ఎన్నో విధాలుగా నిస్సహాయ స్థితిలో ఉన్న వారు ఉన్నారని, వారికి తమ వంతు బాధ్యతగా సేవలందించేందుకు ముందుకు రావాలని కోరారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా సహకారాన్ని అందుకుంటున్న వారంతా ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అయితే ఇక్కడ చదువుతున్న సుమారు 200 మంది అనాధ విద్యార్థుల కోసం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నూతన దుస్తులను అందజేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ భోజన విందును సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత పాండు, సులోచన రాణి, ఎండల రజిని, జి. ప్రేమలత, అనుపమ సుబేదార్, శీతల్ సోనీ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మందిర్ లో వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం, ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో స్వయం శ్రీ బలరాముడు, శ్రీ నిత్యానంద ప్రభువు రూపంలో 500 సంవత్సరాల క్రితం అవతరించిన రోజు జరుపుకునే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలియుగంలో శరణగతి భావన చాలా అరుదైన విషయం కావడంతో భగవంతున్ని ఎలా శరణగతి ప్రాప్తి చేసుకోవాలి, ఆద్యాత్మిక అవగాహనను అవలంభిచుకుంటు ఈ సంసార చక్రం అయిన జన్మ, మృత్యు, జ్వర, వ్యాధి, చక్రం నుంచి విముక్తి పొంది భగవంతుని కృపా కటాక్షం పొందాలని చెప్పి స్వయం భగవంతుడు శ్రీ నిత్యానంద ప్రభువు అవతారంలో వచ్చి శిక్షణ చూపించాడని పురోహితులు రామానంద రాయ గౌరదాస్, ఆదిపురుషం, నితాయ్ చంద్, బలరాం ఆది గురు బోధించారు. ఇందులో భాగంగా చాలా మంది భక్తులు విభిన్న ప్రదేశాల నుంచి వచ్చి ఈ భగవంతుని కార్యాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఇందూరు జిల్లా అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు రామానంద రాయి ప్రభు జి ప్రవచనం ఇచ్చారు.

## ఎడపల్లిలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రైతులకు మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించాలని పంజాబ్ హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లోని కనేరి వద్ద శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించడం సరికాదని కాల్పులను ఖండిస్తూ ఎడపల్లి మండల కేంద్రంలో ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో పీఎం మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ...పంజాబ్ లోని పరిటాల జిల్లా వాసి రైతుల పైన భాష్ప వాయువులను, రబ్బర్ తూటలు ఉపయోగించడం అన్యాయమన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న రైతుల పైన ఈ విధంగా కాల్పులు చేయడం సరికాదు అని రైతులకు సమగ్రమైన చట్టం కల్పించాలని డిమాండ్ చేశారు. పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్నామన్నారు. రైతులు మద్దతు ధర అడిగినందుకు రైతును కాల్చి చంపడం, మరణించిన రైతుకు వారి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అమరులైన రైతులకు ప్రభుత్వము 50లక్షల రూపాయలు చెల్లించాలని వారి కుటుంబానికి ప్రభుత్వం ఒక్కొక్కరికి ఉద్యోగం కల్పించాలని కోరుతున్నామన్నారు. రైతులకు న్యాయమైన డిమాండ్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుచున్నాం లేనియెడల రైతుల ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల అధ్యక్షులు శ్రీపతి మల్లేష్ .జిల్లా ఐఎఫ్టియు నాయకులు కాశ రవి,మండల నాయకులు,హన్మాండ్లు,సుదర్శన్,కొండ్ర లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఎప్పుడు ఇస్తారు?:ఈటల రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అధికారంలోకి రాగానే అడవి బిడ్డలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు అందిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఊసెత్తకపోవడం శోచనీయమని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప బస్సు యాత్ర గురువారం ఆదిలాబాద్ జిల్లాకు చేరింది. గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఇంద్రవెల్లిలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గోండు గిరిజనుల గోస పుచ్చుకోకుండా వెంటనే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. తొలుత గుడిహత్నూర్‌లో బస్సు యాత్రకు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ముఖ్య నేతలు ఈటలకు ఘన స్వాగతం పలికారు. గత ప్రభుత్వం కొండ నాలుకకు మందు పెడతామని చెప్పి, ఉన్న నాలుక ఊడబీకిందని, పోడుపట్టాలిస్తామని నమ్మించి 13 కాలంలు తొలగించి, ఆదివాసుల హక్కులు కాలరాసిందని ధ్వజమెత్తారు. పోడు పట్టాల పేరిట గత పాలకులు కమిటీల మీద, కమిటీలు వేసి కాలయాపన చేశారని, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో గిరిజన ఇతరుల హక్కులు కూడా కాపాడాలని, వారికి రైతుబంధు, పంట సాగుకు రుణాలు అందించాలని కోరారు. ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగతా గ్యారంటీలను కాంగ్రెస్ సర్కార్ మర్చిపోయిందని విమర్శించారు.

## చదువుతోపాటు శారీరిక మానసిక దృడత్వాన్ని పెంపొందించుకోవాలి



### జీజీ కాలేజీ ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






చదువుతోపాటు శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గిరిరాజా ప్రభుత్వం కళాశాలలో నిర్వహిస్తున్న 2023 - 2024 ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు యోగ, కర్రసాము, ప్రదర్శించి వీక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక దృఢత్వం పెంపోందించుకోవాలని, మానసిక దృఢత్వం కోసం యోగ, శారీరక దృఢత్వం కోసం క్రీడాల్లో పాల్గొనాలన్నారు. ఆడపిల్లలు ఆత్మరక్షణకు కర్రసాము లాంటివి నేర్చుకోవాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను అలవారుచుకోవాలని, విద్యార్థులు మానసిక, శారీరకంగా దృడంగా ఉన్నప్పుడే విద్యలో కూడా రానించగలుగుతారన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం భారతదేశన్ని గొప్ప క్రీడా దేశంగా స్థాపించడానికి ఖేలో ఇండియా ద్వారా క్రీడా పోటీలను ప్రవేశపెట్టారన్నారు. అంతేకాకుండా గిరిరాజ్ కళాశాలకు రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందిందని, మట్టిలో మాణిక్యాలుగా మన జిల్లా నుంచి అనేకమంది ఉండగా అందులో ముఖ్యంగా ఈ కళాశాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉండటం గర్వించదగ్గ విషయం అన్నారు. వారికి అనుకూలంగా స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలనీ అసెంబ్లీలో కూడా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, తప్పకుండ క్రీడా ప్రాంగనానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిరాజా కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంమోహన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మినారాయణ, స్థానిక కార్పొరేటర్ ప్రవళిక, శ్రీధర్, మమత, ప్రభాకర్, మండల అధ్యక్షుడు గడ్డం రాజు, బట్టికిరి ఆనంద్, భాస్కర్ శివునూరి, చింతకాయల రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-02-24)RR_times of varha main (13-2).qxd 2/23/2024 6:19 AM Page 7



## ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్‌లో జిల్లా అథ్లెట్ దినేష్ శుభారంభం

### అంతర్జాతీయ స్థాయి లాంగ్ జంప్ లో బ్రాంజ్ మెడల్





టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన దినేష్ వాగ్మారే శుభారంభం పలికాడు. థాయిలాండ్‌లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 35 ఏళ్ల పై వయసు కేటగిరిలో లాంగ్ జంప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. థాయిలాండ్ లో ఈనెల 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో భారత మాస్టర్ అథ్లెట్ గా ప్రాతినిధ్యం వహించి సత్తా చాటాడు. దినేష్ ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. దినేష్ సాధించిన ఘనత పట్ల ఆ శాఖ క్రీడా ప్రతినిధులు గంగారాం, తోట రాజశేఖర్, నాంపల్లి తో పాటు నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శీను నాయక్, బద్దం గోపిరెడ్డి, కిరణ్ కె.వి. కిరణ్ కుమార్, నీతారెడ్డి తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ కు జిల్లా క్రీడాకారులు

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




జూనియర్ నేషనల్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా బాలుర విభాగంలో ముగ్గురు, బాలికల విభాగంలో నలుగురు తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించారు. అయితే బాలుర విభాగంలో కళ్యాణ్ రాజ్, అరవింద్, మహేష్, బాలికల విభాగంలో ఇందు, శ్రావిక, సాత్విక, సోనీ తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రతినిత్యం వహించనున్నారు. వీరు ఈనెల 21 నుంచి 25 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ టోర్నీలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులను అభినందించారు.

## బటీటీడీ తరహాలో శ్రీశైలానికి స్వయంప్రతిపత్తి కల్పించాలి

### 23వ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో తీర్మానం

**అమరావతి,ఫిబ్రవరి22:** శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో కీలక తీర్మానం చేశారు.. శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలో ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో 23వ ట్రస్ట్ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశం సుమారు 4 గంటలపాటు కొనసాగింది. అనంతరం మొత్తం 50 ప్రతిపాదనలను ప్రవేశపెట్టగా 49 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి 1 వాయిదా వేశారు.. అయితే, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో శ్రీశైలం దేవ స్థానానికి స్వయంప్రతిపత్తి కల్పించాలని కోరుతూ దేవాదాయశాఖకు ప్రతిపాదనలు పంపాలని తీర్మానించామని వెల్లడించారు ఆలయ చైర్మన్ చక్రపాణి రెడ్డి.. అలాగే శ్రీశైలంలో భక్తులు, స్థానికుల కోసం సుమారు 19 కోట్లతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆమోదం తెలిపారు. కర్నూలు నగరంలోని దేవస్థానం సమాచార కేంద్రం వద్ద కళ్యాణ మండపం, వాణిజ్య సముదాయానికి రూ.8 కోట్ల 60 లక్షలకు ఆమోదించారు. వీటితోపాటు సున్నిపెంటలో నిర్మిస్తున్న సిబ్బంది వసతిగృహాలకు నీటి సరఫరాకి ఏర్పాటుకు అంచనా వ్యయం రూ. 15 కోట్లు ఆమోదించారు. క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా సూపరింటెండెంట్ ఇంజనీరు పోస్ట్ ఏర్పాటుకు దేవాదాయశాఖకు ప్రతిపాదనలకు తీర్మానించారు. అలానే దేవస్థానంలో క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని తీర్మానించామని ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి మీడియాకు తెలిపారు.

## రాహుల్‌గాంధీ యాత్రలో పాల్గొనను

### అఖిలేశ్ యాదవ్

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విబేధాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృ త్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు.

# గురుకులాల భవనాలకు రూ. 2500 కోట్లు

### అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా సమీకృత గురుకుల పాఠశాలలు

### పైలెట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గం ఎంపిక

### నియోజకవర్గాల వారీగా నాలెడ్జి కేంద్రాలు

### ఉన్నత విద్యాశాఖ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



రాష్ట్రంలో అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యా శాఖ అధికారులను అదేశించారు. గురువారం డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలపై విద్యాశాఖ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ వార్షిక సంవత్సరంలో రూ. 2500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 100 ఎస్సీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు వివరించారు. ఒక్కో రెసిడెన్షియల్ భవనానికి ప్రభుత్వం రూ.25 కోట్లు చొప్పున మంజూరు చేసిందన్నారు. భవన నిర్మాణాలకు గాను బడ్జెట్లో నిధుల కేటాయింపు కూడ జరిగినందున భవన నిర్మాణాల పనులు త్వరితగతిన ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు వేర్వేరుగా ఉన్నట్టుగా కాకుండా ఇక ముందు నిర్మించే భవనాలు ఒక చోట ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఎస్సీ, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలు ఇంటిగ్రేటేడ్‌గా ఒకే చోట నిర్మాణం చేయడంతో స్థల సమస్యను అదిగమించొచ్చని సూచించారు. కామన్ అందేటి సౌకర్యాలతో కూడ కొంత అదనపు ప్రయోజనం కలుగుతుంద న్నారు. అన్ని సామాజిక వర్గాల విద్యార్థులు ఒకే చోట ఉండటంతో విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడంతో కుల రహిత సమాజానికి బాటలు వేసిన వారమవుతామన్నారు. అలాగే మిని ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి బాగుంటుందని వివరించారు. ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం కోసం మదిర నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. ఎస్సీ, బిసి, ,మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను చింతకాని మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం సమీపంలో ఉన్న 10 ఎకరాల స్థలంలో నిర్మాణం చేయనున్నట్టు చెప్పారు. ఎస్సీ, బిసి, మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎర్రుపాలెం మండల పరిధిలో నిర్మాణం చేయడానికి స్థల ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం బెంగళూర్కు చెందిన ఆర్కిటెక్ ప్రతినిధులు దేశంలో వివిద ప్రాంతాల్లో వారు చేపట్టిన ఇంటర్ నేషనల్ మోడల్ పాఠశాలలకు సంబందించిన పవర్ పాయింట్ ప్రజేటింషన్ను విద్యాశాఖ అధికారుల సమశ్యంలో డిప్యూటి సీఎం తిలకించారు. అన్ని హంగులతో అత్యుత్తమ ప్రమాణాలతో 100 రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు ఒకే మోడల్ గా చేపట్టాడానికి తగిన చర్యలు తీసుకోవాలని అదేశించారు. నిరుద్యోగులకు కోచింగ్ సౌకర్యం కోసం నాలెడ్జ్ కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాల వారీగా ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటి సీఎం తెలిపారు.

# సార్ మమ్మల్ని ఆదుకోండి..

### సీఎం రేవంత్‌కు 2008 డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన

**హైదరాబాద్:** 2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.

2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్దతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

## కరెంట్ కట్ చేస్తే.. సస్పెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)..

ఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

### గత ప్రభుత్వ సిబ్బంది అత్యుత్సాహంతో..

ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని.. మిగతాచోట్ల ఎలాంటి ఇబ్బందీ లేదని ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వీ ఈ సమీక్షలో వివరించారు. ఆయాచోట్ల సరఫరా లోపానికి కారణాలేమిటని సీఎం ప్రశ్నించగా.. సబ్‌స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరిచూడాలని, అలా చేయకపోవడంతో సమస్య తలెత్తిందని సీఎండీ వివరించారు. దీంతో ఇలా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మరమ్మతులు, సాంకేతిక సమస్యలు, ప్రకృతిపరమైన కారణాలు మినహా విద్యుత్ సరఫరాలో కోతలు ఉండొద్దని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలు విధించే పక్షంలో ముందుగా ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో కోతలు విధిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో సరిపడా విద్యుత్ అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అధికారులు సీఎంకు వివరించారు. ఈసారి ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు సగటున 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామని.. గతేడాది ఇదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్ల సరఫరానే ఉందని తెలిపారు.

## వనం వీడి జనంలోకి



చివరి అంకం. వనప్రవేశంతో జాతర ముగిసిపోతుంది.

### నేడు గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి రాక

మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించడానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్‌రెడ్డి గురువారం రానున్నారు. గవర్నర్ ఉదయం 10.00 గంటలకు, సీఎం మధ్యాహ్నం 12.00 గంటలకు మేడారానికి చేరుకోనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితర మంత్రులు రానున్నారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా మేడారానికి రానున్నట్టు మంత్రి సీతక్క తెలిపారు.

## మరో రెండు గ్యారంటీలకు ముహూర్తం ఖరారు!

(మొదటి పేజీ తరువాయి)..



అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ ఈ పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే, సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్ బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. అందుకు సంబంధించి ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్ శాఖ ఫ్లెక్సీల ద్వారా తగిన ప్రచారం చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్న అర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతరంగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణరావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ అక్రమాల కేసులో నలుగురు ప్రభుత్వ అధికారుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)..

మాజీ మంత్రికి ఉచ్చు బిగియనుందా..!?

గొర్రెల స్కీమ్ లో జరిగిన స్కామ్ పై గచ్చిబౌలి పోలీసు స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు కాగా ఈ కేసులు ఎసిబికి బదిలీ చేశారు. ప్రైవేట్ వ్యక్తులతో కలిసి ఉన్నతాధికారులు బినామీ ఖాతాలు తెరిచి రూ.2.10 కోట్ల నిధులు మళ్లించారని ఎసిబి గుర్తించింది. ఈ క్రమంలో ఓ వైపు అధికారుల అరె స్టుల పర్వం తీవ్ర కలకలం రేపుతున్నది. అయితే కేసు పూర్వపరాలు ఎలా ఉన్నా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కనుసన్నల్లోనే ఈ అక్రమాలు జరిగాయనే ఆరోణలు గుప్పుమంటున్నాయి. దీంతో ప్రస్తుతం నలుగురు అధికారులు అరెస్ట్ కాగా, ఈ కేసులో అంతిమంగా మాజీ మంత్రికి ఉచ్చుబిగిసుకోనున్నాదా? అనేది గులాబీ పార్టీతో పాటు ఆయన అభిమానుల్లో చర్చగా మారుతున్నది. పశుసంవర్ధక శాఖలో ఇప్పటికే ఫైల్స్ మాయం కేసు నడుస్తుండగా తాజాగా గొర్రెల పంపిణీ స్కీమ్ లో అక్రమాల కేసుపై ఎసిబి దూకుడుతో ఏం జరగబోతున్నదనేది సస్పెన్స్ గా మారింది. తీవ్రస్థాయిలో ఆసక్తిని రేపుతోంది.

## ఎన్టీఆర్‌తో నటించాలని ఉందన్న శ్రీశాంత్



సినిమాతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కొమరం భీంగా అద్భుత నటన కనబర్చి గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు విదేశాల్లోనూ ఎన్టీఆర్ కి భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు. ఇక ఎన్టీఆర్ ఫ్యాన్స్ జాబితాలో క్రికెటర్స్ కూడా ఉన్నారు. తాజాగా మరో క్రికెటర్ అయితే ఏకంగా ఎన్టీఆర్ తో నటించాలని ఉందంటూ తన మనసులో కోరికను బయటపెట్టాడు. టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ తాజా ఇంటర్వ్యూలో జూనియర్ ఎన్టీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తారక్ పై తనకున్న అభిమానాన్ని చూపుతూ తాజా ఇంటర్వ్యూలో శ్రీశాంత్ చేసిన కామెంట్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. ఈ మేరకు శ్రీశాంత్ మాట్లాడుతూ..' ఎప్పటికైనా ఎన్టీఆర్ తో నటించాలని ఉంది. ఎన్టీఆర్ నటన అంటే నాకు చాలా ఇష్టం. ఆయన డాన్స్ కి నేను పెద్ద ఫ్యాన్ ని. గతంలో ఒకసారి నేను ఎన్టీఆర్ ని కలిసాను. ఆ సమయంలో ఆయనతో మాట్లాడాను. మీరు బాగా డాన్స్ చేస్తారు అని చెప్పాను. దానికి ఆయన థాంక్స్ చెప్పడంతో పాటు సరదాగా లయింగ్ కిస్ కూడా ఇచ్చారు. ఎన్టీఆర్ ని చూస్తే ఎంతో మోటివేట్ గా ఉంటుంది. నేను ఎన్టీఆర్ ని కలిసిన ఈవెంట్లో అల్లు అర్జున్ కూడా ఉన్నారు' అంటూ చెప్పుకొచ్చాడు. ఒకప్పుడు ఇండియన్ బెస్ట్ బౌలర్స్ లో ఒకరిగా పేరు తెచ్చుకున్న శ్రీశాంత్ క్రికెట్ నుంచి రిటైర్డ్ అయిన తర్వాత 2017లో సినీ ఆరంగేట్రం చేశాడు. 'అక్సర్ 2' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత కొన్ని సౌత్ సినిమాల్లో నటించాడు. చివరగా 'కాతువాకుల రెండు కాదల్' సినిమాలో కనిపించాడు. ప్రస్తుతం బాలీవుడ్ తో పాటు కొన్ని సౌత్ సినిమాల్లో నటిస్తున్నాడు.

## విడుదలకు సి202 హారర్ చిత్రం రెడీ

మైటీ ఒక్ పిక్చర్స్ పతాకం పై తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'సి 202'. మున్నా కాశి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ హర్రర్ థ్రిల్లర్ చిత్రానికి మనోహరి కె ఎ నిర్మాత. పూర్తి సినిమా రాత్రిపూట చిత్రీకరించబడిన ఈ సినిమా.. ప్రస్తుతం షూటింగ్ అంతా పూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీగా ఉంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ విశేషం ఏమిటంటే.. ఒక్క డైలాగ్ కూడా లేకుండా ముఖ్య తారాగణాన్ని చూపిస్తూ.. కేవలం సౌండ్ ఎఫెక్ట్స్‌తో ఉండటం. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండటమే కాకుండా.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు, హీరో అయిన మున్నా కాశి మాట్లాడుతూ.. 'సి 202' ఒక వైవిధ్యమైన కథతో తెరకెక్కించాం. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ చూస్తే అందరికీ అది అర్థమవుతుంది. ఒక డైలాగ్ కూడా లేకుండా క్యారెక్టర్‌లను చూపిస్తూ సౌండ్ ఎఫెక్ట్స్‌తో.. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సినిమాపై ఇంట్రస్ట్ కలిగించేలా ట్రైలర్‌ని కట్ చేశాం. ఈ ట్రైలర్‌ని 'సౌండ్ ఆఫ్ సి 202' అని పిలుచుకుంటున్నాము. ఈ ట్రైలర్‌ని మంచి సౌండ్ సిస్టమ్‌తో చూడండి, ఖచ్చితంగా సినిమా చూడాలనే ఆసక్తి కలుగుతుంది. సినిమా విషయానికి వస్తే.. 'సి 202' చిత్రం ఆద్యంతం రాత్రిపూట చిత్రీకరించబడింది. కథ, స్క్రీన్‌ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఈ సినిమాను అద్భుతమైన సస్పెన్స్, భయపడే హారర్ సన్నివేశాలతో.. మంచి థ్రిల్లింగ్ ఎపిసోడ్స్‌తో చిత్రీకరించాము. షూటింగ్ అంతా పూర్తయింది. ప్రస్తుతానికి రామానాయుడు స్టూడియోస్‌లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సాంకేతికంగా మేము హై-ఎండ్ కెమెరాలను మరియు మంచి లైటింగ్ పరికరాలను ఉపయోగించాము. ఈ సినిమాలో తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ వంటి సీనియర్ నటులు ప్రధాన పాత్రలు పోషించారు. వీరంతా ఇప్పటి వరకు చేయని పాత్రలో నటించి ప్రేక్షకులను థ్రిల్ చేయబోతున్నారు. ఈ చిత్రంలో 21 నిమిషాల పాటు గ్రాఫిక్స్ ఉంటాయి. అవన్నీ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తాయి.. త్వరలోనే చిత్ర విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## శ్రీవిష్ణు కొత్త చిత్రం ఓం భీమ్ బుష్



యంగ్ హీరో, కథల విషయంలో ఆచితూచి అడుగేసే శ్రీవిష్ణు సరికొత్త మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. గత సంవత్సరం 'సామజవరగమన' చిత్రంతో విజయం అందుకున్న ఆయన మరో హిలేరియస్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు. 'బోచేవారెవరురా' చిత్రం తర్వాత శ్రీవిష్ణు , ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ మరోసారి కలిసి నటించడం విశేషం. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల్లో యు.వి. క్రియేషన్స్ బ్యానర్‌పై ఓ చిత్రం రూపొందుతోంది. హర్ష కొనుగంటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు 'ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికర టైటిల్ ఖరారు చేశారు. 'నో లాజిక్.. ఓన్లీ మ్యాజిక్' అనే క్యాప్షన్ ఇచ్చారు. తాజాగా ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఓం భీమ్ బుష్ పేరు వినగానే ఏదో మంత్రం చదివినట్లు అనిపిస్తోంది. పోస్టర్ చూస్తే శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ వ్యోమగాముల పాత్రలు పోషించినట్లు తెలుస్తోంది. బ్రోచేవారెవరురా సినిమాతో హిట్ కొట్టిన ఈ ముగ్గురు మరోసారి నవ్వించడానికి రెడీ అవుతున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# మహేశ్ బాబుకు కొత్తగా మేకోవర్

## కొత్త సినిమా షూట్‌తో రాజమౌళి ఆంక్షలు



కొత్త సినిమా కోసం మహేశ్ బాబును కొతత్గా చూపాలని స్టార్ డైరెక్టర్ రాజమౌళి యోచిస్తున్నారు. అందుకోసం మహేశ్ బాబును కేవలం షూటింగ్‌కే పరిమితం చేయాలని, బయట కనపకుండా చూడాలిన అనుకుంటున్నాడట. అందుకే అతను ఇక పబ్లిక్ గా కనిపించరాదని ఆంక్షలు పెట్టారని టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ఎలాంటి ఈవెంట్స్ కు కానీ, మూవీ ఫంక్షన్స్ కు హాజరుకాకూడదని ఆదేశాలు జారీ చేశారట. ఇప్పుడు ఇదే న్యూస్ టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది. ఇకపై మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించకూడదని ఎస్ఎస్ రాజమౌళి చెప్పి నట్లు టాక్ వినిపిస్తుంది. మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్స్ లో సినిమా రాబోతున్న విష యం తెలిసిందే.. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూ స్తున్నారు. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా పాత్ర కోసం మహేష్ బాబు గెటప్ మార్చనున్నారు. అలాగే బాడీ బిల్డింగ్ కూడా చేయబోతున్నాడు. ఆయన కొత్త గెటప్ ఎలా ఉంటుందో జనాలకు తెలియకూడదు. అందుకే మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించవద్దని రాజమౌళి రూల్ పెట్టారని టాక్. మిగతా దర్శకులతో పోలిస్తే రాజమౌళి వర్క్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. జక్కన్న సినిమాలు తీయడానికి చాలా సమయం తీసుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే హీరోల లుక్స్ ను కూడా మార్చేస్తుంటారు ఇప్పుడు మహేష్ బాబు లుక్ ను కూడా మారుస్తున్నారట దర్శకుడు రాజమౌళి. అందుకు తగ్గట్టుగానే మహేష్ బాబు విదేశాలకు వెళ్లి మరీ శిక్షణ పొందుతున్నాడు. మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా హిట్ అయినా కూడా అది మహేష్ బాబు అభిమానులకు ఆశించిన స్థాయిలో కిక్ ఇవ్వలేకపోయింది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే గస్ట మూవీగా నిలవనుంది. రాజమౌళి ఈసారి తన టెక్నికల్ టీమ్ లో కొన్ని మార్పులు చేయనున్నాడని అంటున్నారు. దాంతో సినీవర్గాల్లో క్యూరియాసిటీ మరింత పెరిగింది.

# డిఫరెంట్‌గా గీతాంజలి మళ్లీ వచ్చేసింది

## శ్మశానంలో టీజర్ లాంచ్ కార్యక్రమం



ఈమధ్య సినిమాల ప్రచారాలు కొంచెం విచిత్ర ధోరణిలోనే వెళుతున్నాయని చెప్పుకోవచ్చు. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా చిత్ర నిర్వాహకులు కూడా వైవిధ్యంగా ఉండటం కోసమని ఏకంగా శ్మశానవాటికలోనే తమ సినిమా టీజర్ లాంచ్ చేస్తున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ శనివారం రాత్రి 7 గంటలకు బేగంపేట్ స్మశాన వాటికలో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' టీజర్ లాంచ్ చేస్తున్నాం అని ఆ చిత్ర పీఆర్ మీడియా వాళ్ళకి మెసేజ్ లు పంపాడు. ఈ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా ఇంతకు ముందు విడుదలై ఘన విజయం సాధించిన 'గీతాంజలి' కి సీక్వెల్ గా వస్తోంది. ఇందులో అంజలి ప్రధానపాత్రలో నటించింది. శివ తుర్లపాటి దీనికి దర్శకుడు, కోన వెంకట్ కథని సమకూర్చారు, ఈ సినిమా నిర్మాణంలో కూడా భాగం అయ్యారు. ఇంకా ఇందులో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇంకా చాలామంది నటీనటులు నటించారు. ఈ సినిమా నటి అంజలికి 50వ సినిమా కావటం ఆసక్తికరం. ఈసారి ప్రచారాలు వినూత్నంగా ఉండాలని చిత్ర నిర్వాహకులు అనుకు న్నారేమో, అందుకని ఈ చిత్ర ప్రచార చిత్రాలు బేగంపేట లోని స్మశానవాటికలో చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. సినిమా నేపథ్యం హర్రర్ అవటం, ఇందులో దెయ్యాలు, ఆత్మలు లాంటివి ఉండటం మూలాన, స్మశానంలో ప్రచారం చెయ్యాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది.

## ఐపీఎల్ 2024కు షమీ దూరం




ఐపీఎల్ 2024 మార్చి 22 నుండి ప్రారంభం కానుంది. దీని షెడ్యూల్?కు సంబంధించి ఈ రోజు సాయంత్రం 5 గంటలకు వెలువడనుంది. కాగా.. షెడ్యూల్ ప్రకటించకముందే గుజరాత్ టైటాన్స్‌కు భారీ షాక్ తగిలింది. ఐపీఎల్ 2024 నుంచి గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ దూరం అయ్యాడు. ఎడమ చీలమండ గాయం కారణంగా ఐపీఎల్ 2024 నుండి తప్పుకోవాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించి బీసీసీఐ వర్గాలు సమాచారం అందించాయి. అయితే గుజరాత్ టైటాన్స్, ఐపీఎల్ వర్గాలు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.గత వన్డే ప్రపంచకప్ తర్వాత చీలమండ గాయం వల్లే ఏ సిరీస్‌లోనూ ఆడకుండా విశ్రాంతి తీసుకుంటున్నాడు. గుజరాత్ జట్టులో కీలకమైన షమీ లేకపోవడం పెద్ద దెబ్బే అని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రెండుసార్లు ఫైనల్‌కు చేరుకోవడంలో షమీ కీలక పాత్ర పోషించాడు. ఇదిలా ఉంటే.. షమీ జనవరి చివరి వారంలో లండన్‌లో ఉన్నాడని, అక్కడ తన చీలమండ గాయానికి ప్రత్యేక ఇంజెక్షన్లు చేయించుకున్నాడని, అయినప్పటికీ అతని నొప్పిని తగ్గించలేదని, ఇప్పుడు అతనికి ఆపరేషన్ తప్ప మరో మార్గం లేదని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. కాగా.. మహ్మద్ షమీ సర్జరీ కోసం యూకే వెళ్లనున్నట్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో షమీ ఐపీఎల్ ఆడటం కష్టమని అంటున్నారు.

## శ్రేయాస్‌పై విమర్శల వెల్లువ

టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి అడ్డంగా దొరికిపోయాడు. గాయం తిరగబెట్టిందని, వెన్నునొప్పి వస్తుందని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కి వెళ్లిన శ్రేయాస్.. ఫిట్‌గా ఉన్నాడని తాజాగా తేలింది. శ్రేయాస్ ఫిట్‌గా ఉన్నాడని బీసీసీఐకి ఎన్‌సీఏ వైద్య బృందం రిపోర్ట్ ఇచ్చింది. మ్యాచ్ ఆడే సామర్థ్యంతో అతడు ఉన్నాడని బీసీసీఐకి ఎన్‌సీఏ నివేదిక పంపింది. దాంతో శ్రేయాస్‌పై విమర్శలు మొదలయ్యాయి. వెన్నునొప్పి కారణంగా ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టులకు ప్రకటించిన భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. రెండో టెస్టు ముగిసిన అనంతరం శ్రేయస్ ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చుకోవడానికి ఎఎన్‌సీఏకి వెళ్లాడు. తనకు గాయం తిరగబెట్టిందని, వెన్నునొప్పి వస్తుందనే కారణాలతో దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ రంజీ ట్రోఫీ 2024కి దూరమయ్యాడు. త్వరలో బరోడాతో జరిగే క్వార్టర్ ఫైనల్స్‌కు శ్రేయాస్ జట్టుకు అందుబాటులో ఉండడం లేదని ముంబై క్రికెట్ అసోషియేషన్ పేర్కొంది.అయితే ఎన్‌సీఏ ఇచ్చిన తాజా రిపోర్ట్.. శ్రేయస్ అయ్యర్ చెప్పిన దానికి పూర్తి వ్యతిరేకంగా ఉంది. శ్రేయస్‌కు కోతగా గాయమే లేదని, అతను ఫిట్‌గా ఉన్నాడని బీసీసీఐకి ఎన్‌సీఏ రిపోర్ట్ ఇచ్చింది.





## బాంద్రాలో ఖరీదైన ఫ్లాట్ కొన్న యశస్వి జైస్వాల్

టీమిండియా యువ సంచలనం యశస్వి జైస్వాల్ వాణిజ్య రాజధాని ముంబైలో ఓ ఫ్లాట్ కొనుగోలు చేసినట్లు సమాచారం. అత్యంత ఖరీదైన బాంద్రా ప్రాంతంలో ఓ ఫ్లాట్‌ను కొనుగోలు చేశాడట. ఈస్ట్ బాంద్రాలో వింగ్ 3 ఏరియాలోని 1100 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ఫ్లాట్‌ను యశస్వి కొన్నాడట. దీని ధర దాదాపు రూ. 5.4 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. 2024 జనవరి 7న జైస్వాల్ పేరిట కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైనట్లు తెలుస్తోంది. అదానీ రియల్టీకి చెందిన బిల్డర్స్ నిర్మించిన ఈ నివాస స్థలంలో చదరపు అడుగు ధర రూ. 48 వేలుగా ఉంది. 22 ఏళ్ల యశస్వి జైస్వాల్ చిన్నపటినుంచి చాలా కష్టాలను అనుభవించాడు. 2001 డిసెంబరు 28న ఉత్తరప్రదేశ్‌లో జన్మించిన యశస్వికి చిన్నతనం నుంచే క్రికెట్ అంటే పిచ్చి. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా అతడికి పెద్దగా ప్రోత్సాహం లభించలేదు. అయితే యశస్వి 13 ఏళ్ల వయసులో సొంతూరు భదోయిని వీడిన అతడి కుటుంబం ముంబైకి మకాం మార్చారు. ముంబైకి వచ్చిన కొత్తలో అతడు టెంట్‌లో నివసించేవాడు. డబ్బు కోసం పలు దుకాణాల్లో పనిచేసేవాడు. బాగా ఆడుతున్న యశస్విని కోచ్ జ్వాలా సింగ్ చేరదీశాడు. అక్కడ తన నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకున్న యశస్వి.. ముంబై అండర్-19 జట్టుకు ఎంపికయ్యాడు. అండర్-19, దేశవాళీ టోర్నీలలో అదరగవుతాడంతో ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్‌కు ఆడే అవకాశం వచ్చింది. ఎలాంటి బెరుకు లేకుండా.. బౌండరీలతో రెచ్చిపోయాడు. రాజస్థాన్ తరపున 2023 సీజన్‌లో 14 మ్యాచుల్లోనే 625 పరుగులు చేశాడు. దాంతో టీమిండియాలో చోటు దక్కింది. గతేడాది వెస్టిండీస్ పర్యటనతో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ బాది తానేంటో నిరూపించుకున్నాడు. తాజాగా ఇంగ్లండ్‌తో సిరీస్‌లోనూ వరుసగా సెంచరీలు బాదాడు. మూడు టెస్టుల్లోనే 545 పరుగులు సాధించాడు. ఇందులో రెండు ద్వీశతకాలు ఉన్నాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
23-02-2024


# చెన్నై వేదికగా మార్చి 22న మొదటి మ్యాచ్




## ఐపీఎల్ 2024 షెడ్యూల్ విడుదల

రిచెస్ట్ క్రికెట్ లీగ్‌కు సమయం ఆసన్నమైంది. మరో నెల రోజుల్లో ఐపీఎల్ 2024 ప్రారంభం కాబోతోంది. మార్చి 22వ తేదీన మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా జరగనుంది. అనంతరం అహ్మదాబాద్ వేదికగా 2023 సీజన్ ఫైనలిస్ట్ గుజరాత్ టైటాన్స్, హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా వ్యవహరిస్తోన్న ముంబై ఇండియన్స్ అహ్మదాబాద్‌లో తలబడనున్నాయి. మొదటి 17 రోజులకు అనగా మార్చి 22 నుంచి ఏప్రిల్ 7 వరకు జరగబోయే మ్యాచ్‌లకు బీసీసీఐ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇదిలా ఉంటే.. మార్చి 22 - ఏప్రిల్ 7 మధ్య 21 మ్యాచ్‌లు జరగనుండగా.. అందులో నాలుగు డబుల్ హెడ్డర్ మ్యాచ్‌లు ఉన్నాయి. మార్చి 23న మొదటి డబుల్ హెడ్డర్ మ్యాచ్‌ల్లో భాగంగా మధ్యాహ్నం మొహాలి వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలబడనున్నాయి. ఇక అదే రోజు కోల్‌కతాలో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఇక మార్చి 24 ఆదివారం రాజస్థాన్ రాయల్స్ తమ హోం గ్రౌండ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలబడుతుంది. మొదటి ఫేజ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తన రెండు హోం మ్యాచ్‌లు విశాఖపట్నంలో ఆడనుంది. కాగా, కేంద్ర ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికలకు తేదీలు ప్రకటించగానే.. మిగిలిన మ్యాచ్‌లకు కూడా షెడ్యూల్ ప్రకటిస్తుంది బీసీసీఐ.




## అండర్సన్‌ను తప్పక కొనసాగించాల్సిందేనా?



భారత్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను విజయంతో ప్రారంభించిన ఇంగ్లండ్ క్రికెట్ జట్టు.. ఇప్పుడు సిరీస్‌ను కాపాడుకునే స్థితికి చేరుకుంది. వరుసగా 2 టెస్టు మ్యాచ్‌ల్లో ఓటమిని చవిచూసింది.దీంతో బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లిష్ జట్టు సిరీస్‌లో నిలవాలంటే రాంచీలో జరిగే నాలుగో టెస్టులో తప్పక గెలవాలి. ఫిబ్రవరి 23 శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఈ టెస్ట్ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్‌ని ప్రకటించింది. తుది జట్టులో రెండు ప్రధాన మార్పులు చేసింది. భారత్‌తో ఆడిన 4 మ్యాచ్‌ల్లో 21 వికెట్లు తీసిన ఓలీ రాబిన్ సన్ ను బరిలోకి దింపింది. వరుసగా నాలుగో టెస్టు మ్యాచ్‌కి, ఇంగ్లండ్ తన బ్యాటింగ్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు కానీ బౌలింగ్‌లో రొటేషన్‌ను కొనసాగించింది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు దూరమైన 41 ఏళ్ల వెటరన్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ వరుసగా మూడో మ్యాచ్‌కు రంగంలోకి దిగనున్నాడు. ఈసారి అతనికి విశ్రాంతి ఇవ్వబడుతుందని భావించారు. అయితే జట్టులోని ఇతర ఫాస్ట్ బౌలర్లు కూడా అంతంత మాత్రమే రాణిస్తుండడంతో అండర్సన్‌ను తప్పక కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు, పేస్ బౌలింగ్ విభాగంలో అండర్సన్‌కు అండగా నిలిచేందుకు ఇంగ్లాండ్ చివరి ప్రయత్నంగా మీడియం పేసర్ ఆలీ రాబిన్సన్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చుకుంది. రైట్ ఆర్మ్ పేసర్ రాబిన్సన్ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.అయితే నాలుగో టెస్టులో అతను బరిలోకి దిగనున్నాడు. ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ స్థానంలో అతడిని చేర్చారు. 30 ఏళ్ల రాబిన్సన్ గత 7 నెలలుగా ఎలాంటి టెస్టు ఆడలేదు. జూలై 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఆఖరి టెస్ట్ ఆడాడు. అయితే ఈ బౌలర్ భారత్‌తో ఆడిన 4 టెస్టుల్లో 21 వికెట్లు పడగొట్టాడు. దీంతో చివరి అస్త్రంగా భారత్ ను దెబ్బ కొట్టేందుకు రాబిన్ సన్ ను బరిలోకి దింపింది ఇంగ్లండ్. అయితే రాబిన్ సన్ తీసిన వికెట్లన్నీ ఇంగ్లండ్ గడ్డమీద వచ్చినవే. మరి భారత్ పిచ్‌లపై రాబిన్ సన్ ఏ మేర రాణిస్తాడో చూడాలి. రాబిన్సన్ మాత్రమే కాదు, ప్లేయింగ్ ఎలెవన్‌లో మరో ఆటగాడు చోటు దక్కించుకున్నాడు. లెగ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ మరోసారి అవకాశం దక్కించుకున్నాడు. బషీర్ విశాఖపట్నం టెస్టులో అరంగేట్రం చేసినప్పటికీ రాజ్‌కోట్ మ్యాచ్ కు దూరమయ్యాడు. ఇప్పుడు మళ్లీ తిరిగొచ్చాడు. బషీర్ తన అరంగేట్రం టెస్టులోనే కెప్టెన్ రోహిత్ శర్మతో సహా 4 వికెట్లు పడగొట్టాడు. కాగా, సిరీస్‌లోని మూడు టెస్టులు ఆడిన యువ స్పిన్నర్ రెహాన్ 6 ఇన్నింగ్స్‌లలో 11 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు.

### ఇంగ్లండ్ ప్లేయింగ్ -ఇదే..

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లీ, ఆలీ రాబిన్సన్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్.

## రాంచీ పిచ్‌ని చూసి షాక్‌కు గురైన బెన్ స్టోక్స్!

రాంచీ వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య శుక్రవారం నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పిచ్‌ను పరిశీలించి ఆశ్చర్యపోయాడు. ఇంతకుముందు ఇలాంటి వికెట్‌ను ఎన్నడూ చూడలేదని, మ్యాచ్ జరిగే కొద్దీ ఎలా మారుతుందో చెప్పడం కష్టమని పేర్కొన్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధిస్తే.. సిరీస్ రేసులో నిలుస్తుంది. ఒకవేళ ఓడితే మరో మ్యాచ్ ఉండగానే.. సిరీస్‌ను కోల్పోతుంది. రాంచీ పిచ్‌ని పరిశీలించిన అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మాట్లాడుతూ 'నేను ఇంతకు ముందెన్నడూ ఇలాంటివి పిచ్ చూడలేదు. మ్యాచ్ జరిగే కొద్దీ పిచ్ ఎలా మారుతుందో చెప్పడం కష్టం. భారత్ కాకుండా ఇతర దేశాల మైదానాల్లో పిచ్ చూసిన వెంటనే ఒక అంచనాకు రావచ్చు. కానీ ఇక్కడ మాత్రం ప్రతి రోజూ ఓ సవాలే. ఇప్పటికైతే పిచ్‌పై పచ్చిక బాగానే ఉంది. కొన్నిచోట్ల పగుళ్లు కూడా కనిపిస్తున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు ఇబ్బందులు తప్పకపోవచ్చు' అని అన్నాడు. ఇది కఠినమైన పిచ్ అని ఇంగ్లండ్ వైస్-కెప్టెన్ ఓలి పోప్ పేర్కొన్నాడు. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ పిచ్‌పై చెలరేగే అవకాశం ఉందన్నాడు.



# భారత్‌ను దెబ్బకొట్టేందుకు బరిలోకి ఆలీ రాబిన్సన్



ఐదు టెస్టు మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా శుక్రవారం (ఫిబ్రవరి 23) నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. రాంచీలోని జేఎస్‌సీఏ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ ఇంగ్లండ్‌కు కీలకం. ఎందుకంటే ఇప్పుడు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 2-1 ఆధిక్యంలో ఉంది. 4వ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓడిపోతే సిరీస్ భారత్ వశమవుతుంది. అందువల్ల బెన్ స్టోక్స్ టీమ్ రాంచీ టెస్టు మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాల్సి ఉంది. ఇందుకోసం ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ లైనప్‌లో గణనీయమైన మార్పు తీసుకురావాలని ప్లాన్ చేసింది. గత రెండు మ్యాచ్‌ల్లో ఆడిన వెటరన్ స్పీడ్‌స్టర్ జేమ్స్ అండర్సన్‌కు నాలుగో మ్యాచ్‌లో విశ్రాంతి ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సీనియర్ పేసర్ స్థానంలో ఆలీ రాబిన్సన్‌ను బరిలోకి దింపాలని ఇంగ్లాండ్ కూడా యోచిస్తోంది. ఎందుకంటే రాబిన్సన్ గత మూడు గేమ్‌లలో రిజర్వ్ బెంచ్ కే పరిమితమయ్యాడు. అందువల్ల నాలుగో మ్యాచ్‌లో అతడిని ఆడే అవకాశం ఎక్కువగా ఉంది. ఆలీ రాబిన్సన్ ఇప్పటివరకు టీమ్ ఇండియాతో 4 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 8 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేసి 21 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు ఐదు వికెట్లు కూడా తీశాడు. తద్వారా భారత్‌పై రాబిన్‌సన్ అత్యుత్తమ ప్రదర్శనతో రికార్డు సృష్టించాడు. అందువల్ల రాంచీ టెస్టులో ఇంగ్లండ్ జట్టు స్పీడ్‌స్టర్‌ను బరిలోకి దించడం దాదాపు ఖాయం. ఈ నిర్ణయాత్మక మ్యాచ్ లో ఆడబోతున్న ఆలీ రాబిన్సన్ టీమ్ ఇండియాకు ప్రమాదకారిగా మారనున్నాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఫిబ్రవరి 23 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు టాస్ ప్రక్రియ జరగనుండగా, 9.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని స్పోర్ట్స్ 18 ఛానెల్, అలాగే జియో యాప్‌లోనూ చూడవచ్చు.

# సిరీస్‌పై కన్నేసిన రోహిత్ సేన

### నేటినుండి రాంచీలో నాలుగో టెస్టు

రాజ్‌కోట్‌లో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లండ్‌ను 434 పరుగుల తేడాతో ఓడించిన భారత్ ఇప్పుడు మరో కీలక సమరానికి సిద్ధమైంది. రాంచీలోని జెఎస్‌సిఎ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో నాలుగో టెస్టు కోసం ప్రాక్టీస్ ప్రారంభించింది భారత జట్టు. శుక్రవారం (ఫిబ్రవరి 23) నుంచి మ్యాచ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఐదు మ్యాచ్ ల సిరీస్‌లో టీమిండియా 2-1 ఆధిక్యంలో ఉంది. ఈఈ టెస్టు మ్యాచ్‌లో గెలిస్తే, ఇంగ్లిష్ జట్టుతో జరుగుతున్న ద్వైపాక్షిక సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంటుంది. దీంతో ఈ మ్యాచ్‌లోనూ గెలవాలని రోహిత్ సేన పట్టుదలతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తోంది.దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. టీమిండియా ఆటగాళ్లు బుధవారమే రాంచీకి చేరుకుని ప్రాక్టీస్ ప్రారంభించింది. బీసీసీఐ ప్రాక్టీస్ ఫోటోలను షేర్ చేసింది. సర్ఫరాజ్ ఖాన్, యశస్వి జైస్వాల్, రజత్ పటీదార్ వంటి టీమిండియా యువ ఆటగాళ్లు నెట్ సెషన్‌లో చెమటోడ్చారు. రాంచీలో భారత్ ఇప్పటి వరకు కేవలం 2 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఒక టెస్టులో విజయం సాధించగా మరొకటి డ్రా అయ్యింది. మార్చి 2017లో ఆస్ట్రేలియాతో జరిగిన ఓ మ్యాచ్ లో 210 ఓవర్లలో 9 వికెట్లకు 603 పరుగులు చేసింది టీమిండియా. రోహిత్ శర్మ తన కెరీర్ బెస్ట్ స్కోరు 212 పరుగులు కూడా ఈ గ్రౌండ్ లోనే చేయడం విశేషం. ఈ మైదానంలో రోహిత్ శర్మ, వృద్ధిమాన్ సాహా, అజింక్య రహానే, ఛతేశ్వర్ పుజారా తలా సెంచరీ చేశారు. రవీంద్ర జడేజా రెండు టెస్టుల్లో రెండు అర్ధశతకాలు సాధించాడు. అత్యధిక సిక్సర్ల జాబితాలో రోహిత్ శర్మ (6) ఉన్నాడు. అలాగే అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్లలో రవీంద్ర జడేజా (12 వికెట్లు) ఉన్నాడు.



### భారత టెస్టు జట్టు:

రోహిత్ శర్మ (కెప్టెన్), యస్సవి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, సుందర్, కుల్దీప్ యాదవ్, సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066